ప్రజా వెలుగు ఈ డిజిటల్ వార్త ప్రత్రిక

ప్రజా వెలుగు
E-DIGITAL NEWS

# 'స్క్రబ్ టైఫస్' వలన మరణాలు సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలి

జిల్లాలో స్క్రబ్ టైఫస్' జ్వరాల వలన మరణాలు సంభవించకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వైద్య ఆరోగ్యశాఖ ను సమన్వయం చేసుకుంటూ పంచాయతీ, రెవెన్యూ శాఖలు ముందస్తు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్క్రబ్ టైఫస్' జ్వరాల నివారణ, ముందస్తు జాగ్రత్త చర్యలు, హౌసింగ్ , ఉపాధి హామీ పథకం పనులు, గ్రామ వార్డు సచివాలయ సేవలు తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పీహెచ్సీ వైద్యులు. ఎంపీడీవోలు, తహశీల్దార్లు, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో చిగ్గర్ మైట్ (కీటకం) ప్రభావం కుట్టడం వల్ల స్క్రబ్ టైఫస్' జ్వరాల వస్తాయని, గత కొన్ని సంవత్సరాలుగా ఈ జ్వరాలు నమోదు అవుతున్న, ప్రస్తుతం దీని వలన తీవ్ర అనారోగ్యం, మరణాలకు దారి తీస్తుందని అని చెప్పారు. దట్టమైన చెట్లు, వ్యవసాయ భూముల పక్కనే నివపించే వారిపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని, చిన్న నల్ల మచ్చ (దద్దురు మాదిరిగా) శరీరంపై కనిపించి, జ్వరం వచ్చినట్లయితే స్క్రబ్ టైపస్ గా అనుమానించవచ్చునని తెలిపారు. జ్వరం వచ్చి మూడు రోజుల వరకు తగ్గకుంటే జీ జీ హెచ్ కు వచ్చి రక్త పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ జ్వరాలకు



ఉపయోగించే మందులు ఉప ఆరోగ్య కేంద్రాల్లో (హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్) అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్క్రబ్ టైపస్ జ్వరలపై పూర్తిస్థాయిలో ప్రజలు అవగాహన కలిగించేలా గ్రామాల్లో సచివాలయ ఉద్యోగుల ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించేలా ఎంపీడీవోలు పర్యవేక్షించాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సూచించిన విధంగా నివారణ, ముందస్తు జాగ్రత్త చర్యలు ప్రజలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా పంచాయతీ అధికారులు నిరంతరం పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో గృహ నిర్మాణానికి సంబంధించి గతం లో లే అవుట్లలో ఆప్షన్ 3లో ఇళ్ళు నిర్మించిన కాంట్రాక్టర్ల పనులను పరిశీలించి డీవియేషన్లు ఉంటే వాటిని సరిచేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించని కాంట్రాక్టర్లపై చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద 3డీ మోడల్ లో గృహాల నిర్మాణానికి అనువుగా ఉన్న లేఔట్లను గుర్తించాలన్నారు, ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు చేసిన పశువుల పాకలు వచ్చే వారం నాటికి నూరు శాతం గ్రౌండ్ చేసి డిసెంబర్ 15 నాటికి పూర్తి అయ్యేలా ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో జరిగే సర్వేల రోజువారీ వివరాల డైరీ సచివాలయ ఉద్యోగులు నిర్వహించేలా ఎంపీడీవోలు, పయోగించాలన్నారు. రాత్రి వేళల్లో ఒంటిని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించటం తదితర ముందస్తు జాగ్రత్త చర్యలను పాటించాలని సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈవో వి జ్యోతి బసు , సీపిఓ శేషశ్రీ, జిల్లా హౌసింగ్ పీడీ ప్రసాదు, డ్వామా పీడి శంకర్ పాల్గొన్నారు.

# రెండున్నరేళ్ళల్లో రైతుల ప్లాట్లలో మౌలిక సదుపాయాలు



తుళ్లూరు (గుంటూరు జిల్లా) :-రాజధాని రైతుల రిటర్నబుల్ ప్లాట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ అన్నారు. 11, ఎనిమిది జోన్లలో మినహా రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామాలలోని ప్లాట్లలో మౌలిక సదుపాయాలు, రోడ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఏడాదిలో ప్లాట్లలో మౌలిక సదుపాయాలు చాలా వరకు కల్పించడం జరుగుతుందని, రెండేళ్లన్నరలో రైతులకు పూర్తిగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రాజధానిలోని సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణ పనులు, గుంటూరు ఛానల్‌పై స్టీల్ బ్రిడ్జి నిర్మాణం, రైతుల ప్లాట్లలో మౌలిక వసతుల కల్పన పనులు, ప్లాట్లలో హద్దురాళ్ల ఏర్పాటు తదితర అంశాలను మంగళవారం మంత్రి నారాయణ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీడ్ యాక్సిస్ రహదారిని మంగళగిరి రహదారికి అనుసంధానించి త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అవసరమైన ప్రాజెక్టులకు అనుగుణంగా తదుపరి భూసమీకరణ చేపడతామని, భూములిచ్చిన లంక, అసైన్డ్ రైతుల సమస్యను వచ్చే మంత్రివర్గ సమావేశంలో పరిష్కరిస్తామని చెప్పారు. 66 వేల ప్లాట్స్‌లో ఏడు వేల ఫ్లాట్స్ మాత్రమే రిజిస్ట్రేషన్లు జరగాల్సి ఉందన్నారు. రోజుకు 30 నుంచి 60 మంది రైతులు రిజిస్ట్రేషన్‌లు చేసుకుంటున్నారని తెలిపారు. 450 మంది రైతులకు ఇవ్వాల్సిన 1891 ప్లాట్లకు చెందిన కుటుంబ సభ్యుల మధ్య సమస్యలు ఉన్నాయని, రైతులు ముందుకొచ్చి ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. మంత్రి వెంట అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడిసి) ఛైర్‌పర్సన్ డి లక్ష్మీపార్థసారథి, సిఆర్‌డిఏ అధికారులు, ఇంజనీర్లు ఉన్నారు.

# రామ్మోహన్ నాయుడు నిరూపించుకునే వేళయ్యింది..




దేశంలో ఇప్పుడు ఇండిగో విమాన సంక్షోభం నడుస్తోంది. ఇండిగో విమానయాన సంస్థ సృష్టించిన సంక్షోభం యావత్ భారతదేశాన్ని ఇబ్బంది పెడుతోంది. ఐదు లక్షల మంది విమాన ప్రయాణికులు సైతం తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దేశ ఆర్థిక వ్యవస్థ పై సైతం ఈ ప్రభావం కనిపించింది. అయితే ఒక ఇండిగో కంపెనీ నిర్లక్ష్యంతో భారత ప్రభుత్వం విమర్శల పాలయింది. ముఖ్యంగా పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పై అందరి దృష్టిపడింది. విమర్శకుల నోళ్ళు ఆయనపైనే తెరుచుకున్నాయి. ఆయనను సాహసించదు.

అప్పట్లో టాటా చేతిలో..గతంలో ఎయిర్ ఇండియా ఎయిర్ లైన్స్ టాటా సంస్థ చేతిలో ఉండేది. అప్పట్లో కూడా దాని గుత్తాధిపత్యం పెరగడంతో 1953లో జాతీయం చేయబడింది. 1932లో ఎయిర్ ఇండియాను జే ఆర్ డి టాటా ప్రారంభించారు. ఆ సంస్థను 1953లో ప్రభుత్వం జాతీయం చేసింది. అప్పట్లో ఇండిగో మాదిరిగా గుత్తాధిపత్యంతో ముందుకు సాగింది ఇండియా ఎయిర్లైన్స్. అందుకే 1953లో ప్రభుత్వం దానిని జాతీయం చేసింది. అక్కడకు 70 సంవత్సరాలు తర్వాత 2022 జనవరిలో టాటా గ్రూపు అదే ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసింది. మరోసారి ఆ పరిస్థితి ఇండిగో సంస్థకు రుచి చూపించాల్సిన అవసరం సంబంధిత మంత్రి రామ్మోహన్ నాయుడు పై ఉంది.విమానయానంలో పెద్దది

ఇండిగో విమానయాన సంస్థ భారత డొమెస్టిక్ ఎయిర్ లైన్స్ లో 60 శాతం వాటా కలిగి ఉంది. మంచి సమయపాలనతో పాటు ఉత్తమ సేవలు అందిస్తూ వచ్చింది ఇండిగో. కేవలం పైలట్ల విశ్రాంతి విషయంలో భారత విమానయాన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ అమలు చేసిన కొత్త ఫ్లైట్ డ్యూటీ విధానంతోనే ఇండిగో ఈ సంక్షోభం సృష్టించింది. ఇది గత నవంబర్ నుంచి అమలు చేయాలని సూచించగా.. నెల రోజుల్లోనే చేతులెత్తేసింది ఇండిగో సంస్థ. ఇది ముమ్మాటికి ఆ సంస్థ కృత్రిమ సంక్షోభం. దేశంలో 60 శాతం డొమెస్టిక్ ప్రయాణికుల వాటాను కలిగిన అతిపెద్ద విమానయాన సంస్థగా, ఇండిగో రోజుకు 2200 లకు పైగా విమానాలు నడుపుతోంది. అటువంటి సంస్థ బాధ్యత రాహిత్యంగా వ్యవహరించింది. అతిపెద్ద విమానయాన సంస్థగా ఈ సంక్షోభానికి కారణం అయ్యింది. ఆ అపవాదుకు చెక్ ఒక ప్రైవేటు విమానయాన సంస్థ నిర్లక్ష్యం ఇప్పుడు మంత్రిగా ఉన్న కింజరాపు రామ్మోహన్ నాయుడుకు పెద్ద అపవాదుగా మారింది. అందుకే ఆయన దీనిపై పూర్తిస్థాయిలో దృష్టి

సారించాల్సిన అవసరం ఉంది. ఇండిగో గుత్తాధిపత్యానికి కళ్లెం వేయాల్సిన అవసరం ఇందిరాపు రామ్మోహన్ నాయుడు పై ఉంది. గతంలో టాటా కంపెనీ ఎయిర్ ఇండియా విషయంలో జరిగిన వ్యవహారాన్ని గుర్తు చేసుకోవాల్సి ఉంటుంది. దేశంలో మిగతా ప్రైవేటు ఎయిర్లైన్స్ కు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతో పాటు ప్రభుత్వపరంగా రాయితీలు కల్పిస్తే అవి పుంజుకునేందుకు అవకాశం ఉంటుంది. అదే సమయంలో మున్ముందు ఇండిగో సంస్థను అణచి వేసేందుకు కూడా రామ్మోహన్ నాయుడు ప్రయత్నించాల్సి ఉంటుంది. అది జరిగితే కానీ భవిష్యత్తులో ఇటువంటి సంక్షోభాలు తలెత్తవు. పైగా యువనేతగా ఉన్న కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ఇది ఒక విషమ పరీక్ష గానే గుర్తించుకోవాల్సిన అవసరం ఉంది. పెంచడంతోపాటు ప్రతినెలా 5వ తేదీలోపు జీతం పిఎఫ్, ఇఎస్ఐలు చెల్లించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు బుజ్జి, సుజాత, బి.ముత్యాలరావు ఉన్నారు.

# బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం(బీపీఎస్), లే అవుట్ రెగ్యులేషన్ స్కీం

గుంటూరు నగర ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం(బీపీఎస్), లే అవుట్ రెగ్యులేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్), మీడియా డివైజ్ డిస్ప్లే అంశాల్లో విడుదల చేసిన మార్గదర్శకాలపై అవగాహన కల్గి, సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అత్యంత ఉపయుక్తంగా ఉండేలా బిపిఎస్, ఎల్ఆర్ఎస్, ఆంధ్రప్రదేశ్ రెగ్యులేషన్ అండ్ కంట్రోల్ ఆఫ్ డిస్ప్లే డివైసెస్ రూల్స్ 2025ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. అందులో భాగంగా నగరంలో 1985 నుండి ఈ ఏడాది ఆగస్ట్ 31వ తేదీ లోపు జిఎంసి నుండి అనుమతి లేకుండా లేదా అనుమతి తీసుకున్న ప్లాన్ కి భిన్నంగా నిర్మాణం చేసిన భవనాలను రెగ్యులరైజ్ చేసుకోవచ్చున్నారు. ఇప్పటికే వార్డ్ ల వారీ సచివాలయ కార్యదర్శులు ఇంటింటి సర్వే చేస్తున్నారని, బిపిఎస్ పరిధిలోకి వస్తే రెగ్యులరైజ్ చేసుకోవాలని తెలియచేస్తున్నామని, గడువు అనంతరం రెగ్యులరైజ్ చేసుకోని భవనాలపై



చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సర్వేలో ప్రస్తుతానికి 1145 అనధికార భవనాలను గుర్తించి నోటీసులు ఇచ్చామని పేర్కొన్నారు. బిపిఎస్ కి దరఖాస్తు చేసుకున్నభవనాలను గూగుల్ మ్యాప్ ల ద్వారా పునః పరిశీలన చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించామరు. అలాగే అనధికారికంగా ఏర్పాటు చేసిన లే అవుట్ లు కూడా నిర్దేశిత మార్గదర్శకాల మేరకు రెగ్యులరైజ్ చేసుకోవాలని కోరారు. అనంతరం మీడియా డిస్ప్లే డివైజ్ ల మార్గదర్శకాల పై మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రెగ్యులేషన్ అండ్ కంట్రోల్ ఆఫ్ డిస్ప్లే డివైసెస్ రూల్స్ – 2025 మేరకు గుంటూరు నగరంలోని ప్రతి యాడ్ ఏజన్సీ జిఎంసిలో రిజిస్టర్ చేసుకొని లైసెన్స్ పొందాలన్నారు. హోర్డింగ్ లు, ఏర్పాటు చేసిన భవనాలకు స్ట్రక్చరల్ స్టెబిలిటి సర్టిఫికెట్ తప్పనిసరన్నారు. ప్రభుత్వ కార్యాలయాల గోడలపై, పబ్లిక్ ప్రాంతాల్లో పోస్టర్స్ అంటించడం, బ్యానర్లు నిషేధమని, ఏమైనా బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలంటే జిఎంసికి నిర్దేశిత చలాన చెల్లించాల్సి ఉంటుందని, వాటిపై తప్పనిసరిగా ప్రింటర్, ప్రింటింగ్ ప్రెస్, ముద్రించిన కాపీలు, అనుమతి కాపీ ముద్రించాలన్నారు. విద్యుత్ లైన్ లు, రైల్వే లైన్లు, ప్రజలకు అసౌకర్యంగా ఉండే ప్రాంతాల్లో హోర్డింగ్స్ ఏర్పాటుకు అనుమతులు లేవన్నారు. పై అంశాలపై ఇప్పటికే ఎల్టీపీలు, ప్రిటింగ్ ప్రెస్ నిర్వాహకులు, హోర్డింగ్స్ ఏజన్సీలతో సమావేశాలు ఏర్పాటు చేసి తెలిపామని, నిబంధనలు ఉల్లంఘన చేస్తే చట్టపరంగా భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించడంతో పాటు తగు చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు,

# దేశంలో మొదటి క్వాంటం కంప్యూటర్ అమరావతిలోనే..




అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించి ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి (Minister Parthasarathi) తెలిపారు. ఏపీ కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను మంత్రి మీడియాకు వెల్లడించారు. అమృత్ 2 లో భాగంగా 2026 మార్చి 31 కల్లా పెండింగ్ పనులు ప్రారంభించాలని కేంద్రం స్పష్టం చేసిందని.. అమృత్ 2లో భాగంగా 506 పెండింగ్ ప్రాజెక్టులను రూ.9,613 కోట్ల నిధులతో చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. రూ.163 కోట్లతో అమరావతిలో లోక్ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలిచే ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. ఎల్ 1 బిడ్లను ఆమోదించే బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అమరావతిలో 3 రోడ్ల విస్తరణకు ఎల్ 1 బిడ్ ఆమోదానికి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీకి బాధ్యతలు అప్పగించామన్నారు. చిత్తూరు జిల్లా కుప్పంలో పలార్ నదిపై చెక్ డ్యాం నిర్మాణానికి రూ.15.96 కోట్ల నిధులను పెంచే ప్రతిపాదనకు ఆమోదం లభించిందన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో 417 టీచర్ పోస్టులను అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సాంఘిక సంక్షేమం విభాగంలో సామాజిక సేవలో అనుభవం ఉన్న వ్యక్తులను చైర్మన్లు, మెంబర్లుగా నియమించే ప్రతిపాదనకు కేబినెట్ ఓకే చెప్పిందన్నారు. దేశంలో తొలి క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా కీలక ప్రతిపాదనకు ఆమోదం తెలిపామని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల రూపాయల పెట్టుబడులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 3057 మందికి క్వాంటం అప్లికేషన్స్‌లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం చెప్పిందని అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ విభాగంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన 11 సంస్థల ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని మంత్రి పార్థసారథి తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు తయారు చేయడం కోసం ముందుకు వచ్చిన పలు సంస్థల ప్రతిపాదనలకు, అలాగే క్వాంటం కంప్యూటింగ్ లో శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. ఇటీవల ఎస్ఐపీబీ సమావేశంలో తీసుకున్న పలు పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 సంస్థలకు సంబంధించి 20267 కోట్ల రూపాయల పెట్టుబడులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచడాన్ని సీఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. విద్యుత్ చార్జీలను రూ. 5.12 నుంచి 4 రూపాయలకు తీసుకురావాలన్నది సీఎం లక్ష్యమని చెప్పారు. దీని కోసం రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం పలు సంస్థల ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించిందన్నారు. కృష్ణపట్నం పోర్టులో 4731 ఎకరాలు మల్టీ ప్రొడక్ట్ సెజ్ ఏర్పాటు కోసం 2010లో ల్యాండ్ కొనుక్కున్నారని.. అక్టోబర్ 2019లో గత ప్రభుత్వం ఈ భూ కేటాయింపులను రద్దు చేసిందన్నారు. దీన్ని కోర్టు కొట్టి వేయడం వల్ల ప్రాజెక్టు పదేళ్లు ఆలస్యమైనందున పెనాల్టీని రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. 3 ఏళ్లలో తొలిదశ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించాలని సమయం ఇస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మహిళల ప్రపంచ కప్ గెలుపులో విశేష ప్రతిభ చూపిన రాష్ట్ర క్రీడాకారిణి శ్రీ చరణికి ప్రోత్సాహకం ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామన్నారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు, విశాఖపట్నంలో 500 గజాలు ఇంటి స్థలం ఇవ్వాలని నిర్ణయించినట్లు పార్థసారథి చెప్పారు. గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. పీఎం సూర్యఘర్ కింద ఇంటిపై సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకునే బీసీలకు అదనంగా సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. కేంద్రం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల అదనపు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగం కలిన

బీసీ వినియోగదారులకు రూ.20 వేల సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. రూ.5445 కోట్ల అంచనా బడ్జెట్‌తో పీఎం సూర్యఘర్ ప్రాజెక్టును రాష్ట్రంలో అమలు చేయాలని మంత్రివర్గంలో నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ విషయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు సీఎం తెలిపారన్నారు. ఏడాది కాలంలోనే రెవెన్యూ సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని రెవెన్యూ విభాగాన్ని సీఎం ఆదేశించారని తెలిపారు. 22 ఏ , మ్యుటేషన్, రీ సర్వే సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని.. ఆపై రెవెన్యూ రికార్డులన్నింటినీ బ్లాక్ చైన్ టెక్నాలజీ , క్లౌడ్‌లో సేవ్ చేయాలని సీఎం సూచించినట్లు తెలిపారు. తద్వారా రెవెన్యూ రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా శాశ్వత పరిష్కారం కల్పించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## ఏపీ కేబినెట్.. రూ.9,500 కోట్ల ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్




ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈరోజు (గురువారం) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి.. నిర్ణయం తీసుకున్నారు. దాదాపు 44 అజెండా అంశాలతో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు సంబంధించిన ప్రాజెక్టులు, అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్ నిర్మాణానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అదే విధంగా గవర్నర్ కార్యాలయం, గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి మంత్రివర్గ సమావేశంలో చర్చించి అంగీకారం తెలిపారు. అలాగే పలు సంస్థలకు భూ కేటాయింపులకు కేబినెట్ అనుమతి ఇచ్చింది.

## ఏబీఎన్ ఎఫెక్ట్.. భారీగా నిధులు విడుదల చేసిన డిప్యూటీ సీఎం




పోలవరం మండలంలోని ఐదు గ్రామాలకు చెందిన రహదారుల సమస్యలపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కథనంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గురువారం స్పందించారు. ఈ ఐదు గ్రామాలు.. గవరవరం, గంగన్నగూడెం, తిమ్మన కుంట, కృష్ణంపాలెం ఏడువాడల పాలెం రహదారుల నిర్మాణం కోసం రూ. 7.40 కోట్ల నిధులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంజూరు చేశారు. దీంతో ఈ గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గ్రామస్తులు.. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కథనం వల్లే తమ గ్రామాలకు రహదారుల నిర్మాణం జరుగనుందంటూ వారు స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల ద్వారకా తిరుమల సమీపంలోని ఐ ఎస్ జగన్నాథపురంలో పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్

కల్యాణ్ దృష్టికి రహదారుల నిర్మాణం అంశాన్ని పవన్ దృష్టికి ఆయా గ్రామస్తులు తీసుకు వెళ్లారు.

# గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేశ్ కీలక భేటీ.. పెట్టుబడులపై చర్చ



కెనడియన్ పెట్టుబడులకు సహకారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అధ్యక్షుడు గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేశ్ సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలతో ముందుకెళ్తొందని తెలిపారు. ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకారం అందించాలని కోరారు.సీఎం చంద్రబాబు నేతృత్వంలో గత 18నెలల్లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.20లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని వివరించారు. 1053 కిలోమీటర్ల సుదూర తీర ప్రాంతం, సువిశాలమైన రోడ్లు, రైలు మార్గాలు, ఆరు ఆపరేషన్ పోర్టులు, ఆరు ఎయిర్ పోర్టులతో విస్తృతమైన కనెక్టివిటీ కలిగి ఉందని తెలిపారు. మరో ఆరునెలల్లో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్ పోర్టుతోపాటు మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు.

# గుజ్జనగుండ్లలో వికాస్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంప్




గుంటూరు పశ్చిమలో పీ-4 కార్యక్రమంలో భాగంగా 39వ డివిజన్ గుజ్జనగుండ్లలో వికాస్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించాను.

స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకొచ్చిన 10 కీలక సూత్రాలలో పీ-4 మా గుంటూరు పశ్చిమలో అద్భుతంగా అమలవుతూ ఉండడం నాకు ఎంతో ఆనందంగా ఉంది.పబ్లిక్ - ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్ రూపంలో ప్రభుత్వ విధానాలు, ప్రజల అవసరాలు, సేవాభావం all in one ప్లాట్‌ఫారమ్‌గా పనిచేస్తున్న విధానం నిజంగా ప్రశంసనీయం.నేడు 106 సచివాలయ పరిధిలో ఉన్న 1900 బంగారు కుటుంబాలకు వికాస్ హాస్పిటల్స్ మార్గదర్శులుగా ముందుకు రావడం ఎంతో గొప్ప విషయం.

పరీక్షలు, మందులు, అవసరమైతే శస్త్రచికిత్సల వరకు పూర్తి ఆరోగ్య భరోసా అందించేందుకు బాధ్యత తీసుకున్న వికాస్ హాస్పిటల్స్ సీఈఓ గారికి, డాక్టర్లు, నర్సులు, మొత్తం సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు.

ఇప్పటికే చార్టెడ్ అకౌంటెంట్లు, పారిశ్రామికవేత్తలు, టీచర్లు, డాక్టర్లు, విద్యాసంస్థల మేనేజ్మెంట్లు అనేక మంది ముందుకు వచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం మన సమాజంలో ఉన్న మంచి మనసుకు నిదర్శనం.

రాబోయే రోజుల్లో విద్య, ఆరోగ్యం, ఉపాధి, మౌలిక వసతులుప్రతి రంగంలో మరిన్ని మార్గదర్శులు చేరడంతో పీ4 గుంటూరు పశ్చిమలో ఇంకా బలంగా నిలుస్తుందనే నమ్మకం నాకుంది.ఈ రోజు మెడికల్ క్యాంప్ విజయవంతం కావడానికి కృషి చేసిన నోడల్ ఆఫీసర్ గారికి, టీడీపీ నాయకులకు, కార్పొరేటర్లకు, స్థానిక

# ఇండిగో నుంచి కోట్ల కమీషన్లు.. దువ్వాడ శ్రీనివాస్ సంచలనం!



దేశం మొత్తం ఇప్పుడు ఇండిగో విమాన సంక్షోభం పై మాట్లాడుతోంది. అయితే అది ఓ ప్రైవేటు విమానయాన సంస్థ. తమ సంస్థలో వచ్చిన సంక్షోభాన్ని బయట పెట్టకుండా దాచి పెట్టింది. దాని ప్రభావం కనిపిస్తోంది. అయితే ఇప్పుడు అందరి వేళ్ళు పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పై చూపిస్తున్నాయి. రాజకీయ ప్రత్యర్థులు ఆయనపై టార్గెట్ చేసుకుంటున్నారు. అయితే చిన్న వయసులో కేంద్ర మంత్రిగా పదవి చేపట్టిన రామ్మోహన్ నాయుడు తనకు ఎదురైన పరిణామాలను గట్టిగానే ఎదుర్కొంటున్నారు. సానుకూల దృక్పథంతో మాట్లాడుతున్నారు. సమస్యకు పరిష్కార మార్గం అన్వేషించారు. అయితే తాను ఒక బాధ్యతాయుతమైన మంత్రిని అని గుర్తించుకొని మాట్లాడుతున్నారు. గత కొద్ది రోజులుగా నిద్రలేని రాత్రులు గడిపానని కూడా చెప్పుకొచ్చారు. అయితే ఒక ప్రైవేటు విమానయాన సంస్థ గుత్తాధిపత్యం మూలంగానే ఈ పరిస్థితి వచ్చింది. కానీ ఆ సమస్యను అలా చూడడం లేదు. రాజకీయంగా మార్చి రామ్మోహన్ నాయుడు ను టార్గెట్ చేస్తున్నారు. అయితే వైసిపి నుంచి ఆ స్థాయిలో ఆయనపై విమర్శలు రాలేదు కానీ.. వైసీపీ నుంచి బహిష్కృతుడైన దువ్వాడ శ్రీనివాస్ కు ఇదో వరంగా మారింది.పట్టు వదలని

విక్రమార్కుడిగా

దువ్వాడ శ్రీనివాస్ కింజరాపు కుటుంబం పై పోటీ చేస్తూనే ఉన్నారు. కింజరాపు ఎర్రంనాయుడు పై చేశారు. ఆయన సోదరుడు అచ్చెన్నాయుడు పై చేశారు. కుమారుడు రామ్మోహన్ నాయుడు పై చేశారు. ఇలా ప్రయత్నం చేసి ఓటమి పాలయ్యారే తప్ప ఒక్కనాడు కూడా గెలిచిన దాఖలాలు లేవు. జగన్మోహన్ రెడ్డి గెలిచిన తర్వాత కింజరాపు కుటుంబానికి కాలు దిగుతారని తెలిసి దువ్వాడకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి ఆశించినట్టే కింజరాపు స్వగ్రామానికి వెళ్లి తొడగొట్టి వచ్చారు. కానీ వారిని పడగొట్టలేకపోయారు. ఎన్నికల్లో బొక్క బోర్లా పడ్డారు. చివరకు కుటుంబ వివాదంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. అది మొదలు ధర్మాన ఫ్యామిలీ పై విరుచుకుపడుతూ వచ్చారు. ఇంకోవైపు కింజరాపు కుటుంబం పై కూడా తన అక్కసు వెళ్ళగకుతూ వచ్చారు.

– నేరుగా కేంద్రమంత్రి పై విమర్శలు..

కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్టు ఇప్పుడు రామ్మోహన్ నాయుడు పై ఇండిగో సంక్షోభం అడ్డం పెట్టుకుని సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు దువ్వాడ శ్రీనివాస్. ఇండిగో విమానయాన సంస్థ నుంచి ప్రతినెల కోట్లాది రూపాయలు కమీషన్ల రూపంలో రామ్మోహన్ నాయుడు తీసుకున్నట్లు ఆరోపిస్తున్నారు దువ్వాడ. అయితే ఇప్పటివరకు కాంగ్రెస్తో పాటు జాతీయ విపక్షాలు కేవలం సంక్షోభాన్ని గుర్తించలేక పోవడాన్ని తప్పుపడుతున్నాయి. కానీ దువ్వాడ శ్రీనివాస్ మాత్రం కోట్ల రూపాయల కమీషన్లు అంటూ సంచలన ఆరోపణలు చేస్తున్నారు. అయితే చెల్లని కాను దువ్వాడ వ్యాఖ్యలను ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. అంతలా కామెడీ పీస్ అయ్యారు దువ్వాడ. ఒకసారి ధర్మానతో పాటు కింజరాపు ఫ్యామిలీలను రాజకీయంగా అణచి వేస్తానని చెబుతున్నారు. తన అభ్యర్థులు ఉంటారని హెచ్చరిస్తున్నారు. జాతీయ పార్టీలతో పాటు బలమైన ప్రాంతీయ పార్టీల నుంచి దిగిన దువ్వాడ శ్రీనివాస్ కే ఛాన్స్ లేకుండా పోయింది. అయితే ఇప్పుడు విమాన సంక్షోభం పై పెద్దపెద్ద మాటలు చెబుతున్న దువ్వాడ శ్రీనివాస్ పై స్పందించేందుకు సామాన్య టీడీపీ కార్యకర్త సైతం ముందుకు రావడం లేదు.

# ఏపీలో కుదుపు.. మంత్రుల తొలగింపు.. ఛాన్స్ వారికే!

రాష్ట్రవ్యాప్తంగా మరోసారి మంత్రివర్గ విస్తరణ తెరపైకి వచ్చింది. త్వరలో రెండేళ్ల పాలన పూర్తవుతున్న తరుణంలో చంద్రబాబు మంత్రివర్గ విస్తరణ చేపడతారని వార్తలు వస్తున్నాయి. అయితే ప్రభుత్వ వర్గాలు మాత్రం మూడేళ్ల వరకు ఎటువంటి మార్పు ఉండబోదని చెబుతున్నారు. అయితే నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని చంద్రబాబు చేసిన ట్వీట్ కు ఏడాది పూర్తయింది. కానీ ఇంతవరకు ఆయనకు మంత్రిగా ఛాన్స్ ఇవ్వలేదు. మార్చిలో ఆయన ఎమ్మెల్సీ అయ్యారు. అదిగో ఇదిగో అంటూ వస్తున్న విస్తరణ మాత్రం కనిపించడం లేదు. అయితే తాజాగా విస్తరణ ఉంటుందన్న సంకేతాలు వస్తున్నాయి. కానీ అందులో ఎంత నిజం ఉందో కానీ తెలియదు. కానీ ఆశావహులు మాత్రం ఆశల పల్లకిలో ఉన్నారు. ఈసారి తమకు మంత్రి పదవి దక్కుతుందని ఆశిస్తున్నారు. ఇటువంటి వారి జాబితా రాష్ట్రవ్యాప్తంగా చాలానే ఉంది. ముఖ్యంగా సీనియర్లు పదవిని ఎక్కువగా ఆశిస్తున్నారు. ఇదే తమకు చిట్ట చివరి అవకాశం అని భావిస్తున్నారు.సీనియర్ల ఎదురుచూపు.

శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు ప్రతి జిల్లా నుంచి సీనియర్లు మంత్రి

పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. శ్రీకాకుళం నుంచి మొదలుపెడితే చాలామంది వెయిట్ చేస్తున్నారు. కళా వెంకట్రావు, గంటా శ్రీనివాసరావు, జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చినరాజప్ప, పితాని సత్యనారాయణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పరిటాల సునీత.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది సీనియర్లు మంత్రి పదవి పై ఆశలు పెట్టుకున్నారు. అయితే అనవసరంగా తేనె తుట్టను కదుల్చుతారా? అన్నది అనుమానమే. ఎందుకంటే రకరకాల సమీకరణలను పరిగణలోకి తీసుకుని మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉంటుంది.

పదిమంది కొత్త వారే చంద్రబాబు తన మంత్రివర్గంలో ఈసారి కొత్తవారికి అవకాశం ఇచ్చారు. దాదాపు పదిమంది మంత్రులు కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైన వారే. కేవలం లోకేష్ కోసమే జూనియర్లను ఎంచుకున్నారని ఒక కామెంట్ ఉంది. అయితే జనసేనతో పాటు బిజెపికి ఛాన్స్ ఇవ్వడం ద్వారా కొంతమంది సీనియర్లకు అవకాశం కల్పించ లేకుండా పోయారు. అయితే మంత్రి పదవులపై ఎక్కడ అసంతృప్తి మాత్రం వినిపించడం లేదు. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డికి రాజకీయ అవకాశం ఇవ్వదలుచుకోలేదు టిడిపి కూటమి నేతలు. అందుకే మరి కొంతకాలం వెయిట్ చేసేందుకు సైతం సిద్ధంగా ఉన్నారు సీనియర్లు. అయితే ఒకరిద్దరు మంత్రులు తప్ప అందరూ గాడిలో పడ్డారు. ఇటువంటి సమయంలో అనవసరంగా చంద్రబాబు మంత్రి వర్గాన్ని కదిలిస్తారా అన్నది అనుమానమే.ఎన్నికలకు ఏడాది ముందు..2029 కి ఏడాది ముందు విస్తరణ జరుపుతారు అనేది ఒక అంచనాగా ఉంది. అప్పుడు సీనియర్లను తీసుకుని జూనియర్లను పార్టీ సేవలకు వినియోగించుకునే అవకాశం ఉంది. అప్పుడే 2029 ఎన్నికలకు వెళ్లి మరోసారి అధికారంలోకి రావాలని చంద్రబాబు ఆలోచన చేస్తున్నారట. అయితే ఈ మొత్తం పరిస్థితిని అధ్యయనం చేసేందుకు ఒక ప్రత్యేక కమిటీ తెలుగుదేశం పార్టీలో ఉన్నట్లు సమాచారం. ఇప్పుడున్న మంత్రుల్లో పది నుంచి 15 మంది మార్పు ఖాయమట. వారి స్థానంలో సీనియర్లకు మంత్రివర్గంలోకి తీసుకుని జూనియర్ల సేవలను ఎన్నికల్లో
వినియోగించుకుంటారని సమాచారం. అయితే అటువంటి ఆలోచన లేదని మరో ప్రచారం ఉంది. ప్రజల్లో ప్రభుత్వం పట్ల సానుకూలతతో పాటు సంతృప్తి ఉంది. ఇటువంటి సమయంలో చేతులు కాల్చుకోవడం తగదని ఎక్కువ మంది సూచిస్తున్నారట. మొత్తానికైతే ఏపీలో కూటమి ప్రభుత్వంలో ఏదో జరుగుతోంది. కానీ ఇప్పుడిప్పుడే మంత్రివర్గ విస్తరణ ఉండదని ఎక్కువ మంది
అభిప్రాయపడుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## విద్యా ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యం: చీఫ్ విప్ జీవి

వినుకొండ:- 10 తరగతిలో వినుకొండ విద్యార్థి స్టేట్ ఫస్ట్ వస్తే 3 లక్షలు క్యాష్ అవార్డు ఉత్తమ ఉపాధ్యాయులకు సింగపూర్ ట్రిప్ రాష్ట్రంలో పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ బాబు పనిచేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు తెలిపారు. పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్ లో గల వై కన్వర్షన్ హాల్లో సోమవారం సాయంత్రం వినుకొండ నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించగా చీఫ్ విప్ జీవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రతి విద్యార్థులు విద్యతోపాటు విలువలు చాలా ముఖ్యమని మంత్రి నారా లోకేష్ విలువలతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు పిల్లలు నైపుణ్యతను గుర్తించి వారిలో దేశభక్తి, జన్మభూమిపై ప్రేమ, మానవత్వం, నైతిక

జన్మభూమిపై ప్రేమ, మానవత్వం, నైతిక విలువలు పెంపొందించి ఆదర్శ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు 2047 విజన్, స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అందుకు అందరూ సహకరించాలని కోరారు. విద్యా వ్యవస్థలో గొప్ప సంస్కరణలు తీసుకువచ్చి 117 జీవోను రద్దుచేసి మూసివేసిన స్కూలను కూడా కొనసాగింపులోకి తీసుకురావడం



జరిగిందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,340 టీచర్ పోస్టులను భర్తీ చేసి రాష్ట్రంలో కొంతమేర ఉపాధ్యాయుల కొరతను తీర్చడం జరిగిందన్నారు. పదవ తరగతిలో 2026 సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. స్టేట్ ఫస్ట్ వచ్చిన విద్యార్థికి 3 లక్షలు క్యాష్ అవార్డు. పదో తరగతి పరీక్షల్లో వినుకొండ నియోజకవర్గంలోని విద్యార్థి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధిస్తే శివశక్తి ఫౌండేషన్ ద్వారా 3 లక్షలు క్యాష్ అవార్డు అందించడం జరుగుతుందని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రకటించారు. జిల్లా ఫస్ట్ వచ్చిన విద్యార్థికి 2 లక్షలు, నియోజకవర్గం ఫస్ట్ వచ్చిన విద్యార్థికి 1 లక్ష రూపాయలు క్యాష్ రివార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఏడు సబ్జెక్టులలో ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి శివశక్తి ఫౌండేషన్ నుంచి అవార్డుతో పాటు వారిని ప్రభుత్వం తరఫున సింగపూర్ ట్రిప్ పంపించడం జరుగుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ బాబు ఉత్తమ ఉపాధ్యాయులను గతంలో సింగపూర్ పంపడం జరిగిందని, ఈ ఏడాది కూడా బెస్ట్ టీచర్స్ ను సింగపూర్ ట్రిప్పు అవకాశం కల్పిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, పదో తరగతి పరీక్షల్లో మంచి ర్యాంకులు ఉత్తీర్ణత సాధించి, ఉపాధ్యాయులు ఉత్తమ టీచర్లుగా అవార్డు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఐదు మండలాల ఎంఈఓలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చీఫ్ విప్ జీవి చొరవతో రామలింగేశ్వర స్వామి గుడి నిర్మాణానికి 4 కోట్లు విధులు మంజూరు.



ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ప్రత్యేక సిఫార్సుతో వినుకొండ కొండపై వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 4 కోట్లు సిజిఎఫ్ నిధులు కేటాయిస్తూ సోమవారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో దేవాలయ నిర్మాణానికి 2 కోట్లు నిధులు ప్రభుత్వం కేటాయించగా, ఆలయ నిర్మాణానికి ఖర్చు అంచనా పెరగడంతో చీఫ్ విప్ జీవి ఆంజనేయులు గారు గుడి నిర్మాణానికి పెరిగిన అంచనాలను ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఆలయ నిర్మాణం ధ్యేయంగా పనిచేస్తున్న చీఫ్ విప్ జీవి ఆంజనేయులు గారు ఆలయ నిర్మాణ అంచనా ఖర్చు పెంపు అంశాన్ని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబుస్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లారు. సీఎం ఆదేశాలతో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి 4 కోట్లు నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయటం, దేవాలయ నిర్మాణానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న జీవి ఆంజనేయులు చూపుతున్న ప్రత్యేక చొరవ పట్ల వినుకొండ ప్రజలుహర్షం వ్యక్తం చేస్తున్నారు..

# గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు :--గుంటూరుపశ్చిమ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో సుమారు రూ. 8.50 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రధానముగా 22 వ డివిజన్ 60ఫీట్ రోడ్, అచ్చయ్య డాబా సెంటర్ వద్ద సీసీ రోడ్,19 వ డివిజన్ నల్లచెరువు 8 లైన్ వద్ద జరిగే సీసీ రోడ్ & డ్రైన్,36 డివిజన్ భాగ్యనగర్ 1st లైన్ నందు జరిగే సీసీ రోడ్,52 డివిజన్ అరండలపేట



1st లైన్ నందు జరిగే బీటి రోడ్ వంటి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళామాధవి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, నాలుగు డివిజన్ల పరిధిలో సుమారు రూ.8 కోట్ల 50 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినట్లు ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి తెలిపారు. ప్రధానముగా 19వ డివిజన్ నల్లచెరువు ప్రాంతంలోని 2, 4, 5, 9 లైన్లలో లో లైయింగ్ ఏరియాల వల్ల చిన్న వర్షానికే నీరు నిలిచిపోతున్న సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు సీసీ డ్రైన్లు, సీసీ కల్వర్టులు, సీసీ రోడ్లు నిర్మించేందుకు శంకుస్థాపన చేశామన్నారు. అలాగే 52వ డివిజన్, 22వ డివిజన్‌లలో కూడా ఇదే రోజు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయంగా ముందుకు తీసుకెళ్తూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులు, స్ఫూర్తితో పారదర్శకతే లక్ష్యంగా పనులు సాగుతున్నాయని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లు పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఒక నెల నుంచి నెలన్నర లోపు అన్ని పనులు పూర్తి చేసి ప్రజలకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఒక్క 19వ డివిజన్‌లోనే రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో అంతర్గత రోడ్లు, లో లైయింగ్ రోడ్ల అభివృద్ధి చేపడుతున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్లు, కార్పొరేటర్లు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. పోలీసులపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి సీరియస్ గుంటూరులోని నల్లచెరువు సమీపంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్నారన్న ఫిర్యాదులతో పోలీసులపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి సీరియస్ అయ్యారు. మద్యం బాబులతో తాము ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు సమస్యను ఎమ్మెల్యే మాధవి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో మరోసారి ఇలాంటివి పునరావృతం అయితే బాధ్యులపై చర్యలు తప్పవు అంటూ పోలీసులను ఆమె హెచ్చరించారు. ఇక ఇకపై స్థానికులు కూడా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై వీడియో తీసి పంపాలని గల్లా మాధవి సూచించారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ కార్యక్రమాలు

జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్, అమృతలూరు గ్రామం మరియు జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ & వేమూరు జూనియర్ కళాశాల, వేమురు గ్రామాలలో ప్రతి నెలా నిర్వహించే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ కార్యక్రమాలు ఇవాళ విశేష స్పందన మధ్య విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమాలకు వేమూరు శాసన సభ్యులు – శ్రీ నక్కా ఆనంద బాబు గారు ప్రత్యేక అతిథిగా హాజరై పాల్గొన్నారు.

–MLA గారి ప్రసంగం ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ

“విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు –ఉపాధ్యాయులు– సమాజం కలిసి పనిచేయడం అత్యంత ముఖ్యమైనది. మెగా PTM కార్యక్రమం ఆ దిశగా ఒక పెద్ద అడుగు. విద్యా రంగాన్ని ప్రపంచస్థాయికి తీసుకువెళ్లే దిశగా ప్రభుత్వం సంకల్పంతో ముందుకు సాగుతోంది'' అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే శ్రీ నక్కా ఆనంద బాబు గారు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న విద్యా విప్లవాన్ని వివరించారు. మెగా PTM 1.0లో 25 లక్షలకు పైగా, మెగా 2.0లో 2.28 కోట్లకుపైగా తల్లిదండ్రులు పాల్గొనడం వలన ఆంధ్రప్రదేశ్ గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో స్థానం సంపాదించిందని గుర్తుచేశారు.

మెగా PTM 3.0ను మరింత విధ్వంసాత్మకంగా, భారీ స్థాయిలో

నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు.

అలాగే MLA గారు పేర్కొంటూ

"ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను పునరుద్ధరించి, విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అందించేందుకు కట్టుబడి ఉంది. కేజీ పీజీ వరకు పాఠ్యక్రమాలలో మార్పులు, మెగా %ఙూజ% ద్వారా ఉపాధ్యాయ నియామకాలు, విద్యా మిత్ర కిట్లు పంపిణీ, నో-బ్యాగ్ డే అమలు వంటి చర్యలు పాఠశాలల్లో కొత్త ఒరవడిని తీసుకొస్తున్నాయి" అని అన్నారు.

అమృతలూరు వేమూరు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు భారీగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

- "మెగా PTM 3.0": రాష్ట్రవ్యాప్తంగా విద్యా విప్లవానికి నాందిటీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యా రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి చేపట్టిన కీలక కార్యక్రమాలలో మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ ఒక ప్రధాన ఆవిష్కరణ.

మెగా PTM 1.0 రాష్ట్రవ్యాప్తంగా అపూర్వ విజయాన్ని సాధించింది.

మెగా PTM 2.0 61,000 పాఠశాలల్లో 2.28 కోట్లకు పైగా తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించింది.

మెగా PTM 3.0 మరింత భారీ స్థాయిలో, పాఠశాలలతో పాటు మొత్తం రాష్ట్రాన్ని ఒక భారీ విద్యా మహోత్సవ వేదికగా మార్చుతూ నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా "విద్యార్థి-తల్లిదండ్రులు-ఉపాధ్యాయులు'' ఒకే వేదికపై కలుసుకొని విద్యా నాణ్యత, అభ్యాస పురోగతి, భవిష్యత్ లక్ష్యాలు, సంస్కరణలపై చర్చించేందుకు అవకాశం కలుగనుంది.

**ప్రభుత్వ లక్ష్యం**

ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ విద్యా రంగంలో ఆదర్శ రాష్ట్రంగా నిలపడం, ప్రతి విద్యార్థికి సురక్షితమైన నాణ్యమైన విద్య అందించడం.

- కూటమి ప్రభుత్వం చేపట్టిన ముఖ్య విద్యా చర్యలు

- పిల్లల చదువునకు నేరుగా ఆర్థిక సాయం

67.27 లక్షల విద్యార్థుల తల్లుల ఖాతాల్లో -10,000 కోట్ల జమ.

-విద్యా మిత్ర కిట్ల పంపిణీ

35.94 లక్షల విద్యార్థులకు రాధాకృష్ణ విద్యామిత్ర కిట్‌లు.

- ఉపాధ్యాయ నియామకాల పెంపు

మెగా DSC ద్వారా 16,347 ఉపాధ్యాయ నియామకాలు.

-పారదర్శక బదిలీలు

68,000 మంది ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి పారదర్శకంగా.

-ఆరోగ్యకరమైన మధ్యాహ్న భోజనం

"డొకాక సిస్టమ్" ద్వారా పోషకాహారంతో కూడిన భోజనం.

**-"నో బ్యాగ్ డే"**

ప్రతి శనివారం నైతిక పాఠాలు, ఆటలు, మానసిక వికాసం కోసం ప్రత్యేక దినం.

-ఆధునిక కరికులం

దేశ స్థాయిలో నూతన పాఠ్యక్రమం ప్రవేశపెట్టడం.

- 9,600 మోడల్ ప్రైమరీ స్కూళ్ల ఏర్పాటు ప్రాథమిక విద్యకు నూతన ప్రమాణాలు.

-గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు

అనవసర ఇంగ్లీష్ మీడియం బలవంతపు విధానాలు

ఐదు సంవత్సరాల్లో ఒక్క DSC కూడా నిర్వహించకపోవడం

డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ఫైబర్ గ్రిడ్ సదుపాయాలు నిలిపివేత

మాతృభాషను నిర్లక్ష్యం చేయడం వల్ల రాష్ట్రం 3వ స్థానంలోనుండి 19వ స్థానానికి పడిపోవడం

**సారాంశం**

మెగా PTM 3.0 ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి ప్రపంచ రికార్డు సాధించే స్థాయి విద్యా మహోత్సవం జరిగే అవకాశముందని ప్రభుత్వం నమ్మకం వ్యక్తం చేసింది.

# టెక్ దిగ్గజాలతో లోకేష్ భేటీ - మరిన్ని గుడ్ న్యూస్‌లు

అమెరికా పర్యటనలో ఉన్న నారా లోకేష్ శాన్ ఫ్రాన్సిస్కోలో టెక్ దిగ్గజాలతో సమావేశం అయ్యారు. గూగుల్, అడోబ్ , ఎన్వీడియా వంటి సంస్థలు ముఖ్యలతో చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అవకాశాల గురించి వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో గూగు ల్అతి పెద్ద ఏఐ హబ్ ను నిర్మిస్తోంది. ఈ క్రమంలో ఆయన గూగుల్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. అక్కడ గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ తో సమావేశం అయ్యారు.ఏపీలో అవకాశాల్ని సుందర్ పిచాయ్‌కు వివరించిన నారా లోకేష్ శాన్ ఫ్రాన్సిస్కోలో అల్ఫాబెట్



సీఈవో సుందర్ పిచాయ్ తో నారా లోకేష్ సమావేశం అయ్యారు. విశాఖపట్నం AI డేటా సెంటర్‌లో $15 బిలియన్ల మైలురాయి పెట్టుబడి పెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది US వెలుపల అతిపెద్ద FDI ప్రాజెక్టులలో ఒకటిగా ఉండబోతోంది. ఈ పెట్టుబడి పురోగతిని సమీక్షించామని.. వేగవంతం చేసే విషయంలో అందించాల్సిన సహకారాన్ని అందిస్తామన్నారు. గే డ్రోన్ సిటీలో డ్రోన్ అసెంబ్లీ, కాలిబ్రేషన్ & టెస్టింగ్ యూనిట్‌ను ,అలాగే సర్వర్ల తయారీ కి అవసరమైన ఎకోసిస్టమ్ ను పెంచడానికి గూగుల్ ను ఏపీకి ఆహ్వానించారు నారా లోకేష్.ఎన్వీడియా వైస్ ప్రెసిడెంట్ తో నారా లోకేష్ సమావేశంప్రస్తుతం టెక్ ప్రపంచంలో సంచలన ఎన్వీడియా. శాంటా క్లారాలోని NVIDIAలో ఎంటర్‌ప్రైజ్ & క్లౌడ్ సేల్స్ VP రాజ్ మిర్పురిని నారా లోకేష్ కలిశారు. AI నైపుణ్య అభివృద్ధి, స్మార్ట్ తయారీ, భవిష్యత్తు సాంకేతికతలపై ఆంధ్రప్రదేశ్‌తో భాగస్వామ్యం కావాలని NVIDIAని ఆహ్వానించారు. ఓమ్నివర్స్ & ఐజాక్ సిమ్‌ని ఉపయోగించి స్మార్ట్ ఫ్యాక్టరీ పైలట్‌ను ప్రతిపాదించినట్లుగా నారా లోకేష్ తెలిపారు.

APలో పెట్టుబడి పెట్టడానికి ప్రపంచ OSAT/ATMP భాగస్వాములను తీసుకురావడానికి అవసరమైన మద్దతు ఇవ్వాలని కోరారు. భారతదేశం తదుపరి AI-ఆధారిత పరిశ్రమకు ఆతిథ్యం ఇవ్వడానికి మేము ప్రతిభ, మౌలిక సదుపాయాలు , విధానాలతో సిద్ధంగా ఉన్నామని వివరించారు.ఇతర దిగ్గజ సంస్థల ఉన్నతాధికారులతో సమావేశాలు.శాంటా క్లారాలోని ఇంటెల్ ప్రధాన కార్యాలయంలో ఇంటెల్ గ్లోబల్ ఐటీ CTO శేష కృష్ణపురతో నారా లోకేష్ సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్ & ప్యాకేజింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయమని ఆహ్వానించారు. దీనికి మా బలమైన సెమీకండక్టర్ ఎకో సిస్టమ్ , VCIC కారిడార్ మద్దతు ఉందని తెలిపారు. IIIT శ్రీ సిటీ / IIT తిరుపతితో ఇంటెల్ అమరావతి AI పరిశోధన కేంద్రం, ఆవిష్కరణల కోసం %నూజ% క్లస్టర్‌లు , ఇంటెల్ స్కిల్ ల్యాబ్‌లను ఏర్పాటుకు అనుకూలంగా ఉంటాయని వివరించారు. అంతకు ముందు ఓపెన్ ఏఐ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ శ్రీనివాస్ నారాయణన్ తో శాన్ ఫ్రాన్సిస్కోలో సమావేశం అయ్యారు. ప్రతి కుటుంబంలో ఓ ఏఐ నిపుణుడు ఉండాలన్న ఆలోచనను అమలు చేసేందుకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి కోసం ఏపీతో కలిసి పనిచేయాలని కోరారు. తొలిదశలో ఏపీలోని అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పాఠశాల విద్యార్థులకు ఉచిత చాట్ జీపీటీ అందించాలని భావిస్తున్నామని, ఏపీలో ఏఐ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌తోనూ సమావేశమయ్యారు. ఇప్పటికిప్పుడు ఏపీలో పెట్టుబడులపై ప్రకటనలు చేయకపోయినా..ఏపీలో ఉన్న అవకాశాలు, ఎకో సిస్టమ్ లు ఆయా కంపెనీ దృష్టిలో పడేలా నారా లోకేష్ చేయగలిగారు.గతంలో ఇలా గూగుల్ ప్రతినిధులకు ఇచ్చిన.. ప్రతిపాదనల వల్లే ఏఐహబ్ వచ్చింది. ముందు ముందు నారా లోకేష్ మార్కెటింగ్ గొప్ప ఫలితాలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.

# గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తున్న లయన్సు క్లబ్



గణపవరం (పశ్చిమ గోదావరి) : గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తున్న గణపవరం లయన్సుక్లబ్ క్రుషి హర్షించతగ్గ విషయంని ఉంగుటూరు శాసన సభ్యులు పత్సుమట్ల దర్మరాజు అన్నారు బుదవారం స్తానిక డిగ్రికాలేజీ ఆవరణలో లయన్సుక్లబ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన బసవతారకం ఇండో అమెరికన్ వైద్యశిబిరాన్ని ప్రారంబించారు ఈసందర్బంగా దర్మరాజు మాట్లాడుతూ ప్రజలకు కేన్సర్ వ్యాది లక్షణాలు నిర్ధారణ పద్దతులు ముందుస్తు పరిక్షలుఅవసరమని అన్నారు వ్యాది పైవైద్యనిపుణులు ప్రజలకు అవగాహన ను ఆయన ప్రశంచించారు ఈలాంటి ఉచిత వైద్యశిబిరాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తారని అన్నారు లయన్సుక్లబ్ నాయకులు చేస్తున్న క్రుషి అబినింధంచవలిసిన

విషయంని అన్నారు ఈశిబిరంలో బసవతారకం ఇండో అమెరికన్ వైద్యులు రోగులకు వైద్యసేలందించారు ఈ కార్యక్రమంలో క్లభ్ అధ్యక్ష కార్యదర్సులు కిలారిరవిబాబు వెల్లంకి నరేష్ లయన్సుక్లబ్ మాజీ గవర్నర్ ఈపూరి సత్యనారాయణ సభ్యులు గంటా అన్నవరం రావూరి నాగరాజు చైర్ పర్సన్ పోశంశెట్టి రామూర్తి కోశాధికారి కెవిస్ ఎన్ మూర్తి ఎస్ ఎల్ నారాయణ ఎన్ ఆర్ ఐ కొనిశెట్టిగణేష్ కూటమినాయుకులు వీర మహిళలు తెలుగు మహిళలు కాలేజీ ప్రిన్సిపాల్ పి నిర్మలాకుమారి పాల్గొన్నారు.

# ఎక్కడ చూసినా చెత్తే!



నరసాపురం:–మున్సిపల్ కమిషనర్‌పై ఎంఎల్ఎ ఫైర్

మున్సిపల్ కమిషనర్ అంజయ్య పని తీరుపై విప్, ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ మండిపడ్డారు. పట్టణంలోని డంపింగ్ సమస్య తలెత్తడానికి 'నీ పనితీరే కారణం, అవసరమైతే సెలవు పెట్టి వెళ్లి పోవాలని' ఎంఎల్ఎ ఫైర్ అయ్యారు. సరైన నిర్ణయం తీసుకోకపోవడం వల్ల ఈ రోజు ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయింది. దీన్ని యుద్ధ ప్రతిపాదికన క్లీన్ చేయాలని, అవసరమైతే లారీలు ఏర్పాటు చేసి గుంటూరు జిందాల్ పవర్ ప్లాంట్‌కు తరలించాలని ఆదేశించారు. మంగళవారం సాయంత్రం పట్టణంలో ఆర్‌డిఓ దాసిరాజుతో కలిసి విప్ నాయకర్ మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. శానీటరీ అధికారులు, సిబ్బందితో వారు సమీక్ష నిర్వహించారు. కొంత మంది వైసిపి కౌన్సిలర్లు డపింగ్ యార్డు సమస్య పరిష్కారం కాకుండా చూస్తున్నారన్నారు. ఇది ప్రజలకు తెలియజేసేందుకు ఎవరు వ్యతిరేకిస్తున్నారో వారి ఇంటి ముందు చెత్త వేయాలన్నారు. అప్పుడే పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య వారికి తెలుస్తుందన్నారు. అలసత్వం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మంత్రి స్వామికి శుభాకాంక్షలు



శింగరాయకొండ:–మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పుట్టినరోజు సందర్భంగా తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో గురువారం పలువురు అధికారులు, నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలియజేసిన అధికారులకు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్‌కు వరుస షాకులు.. సొంత నియోజకవర్గంలో ఎదురుదెబ్బ




వైసీపీ అధ్యక్షుడు, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌కు సొంత ఇలాకాలో మరో షాక్ తగిలింది. ఇప్పటికే పలుమార్లు పులివెందుల నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్న సంగతి తెలిసిందే. తాజాగా వేంపల్లి మండల కేంద్రానికి చెందిన 200 మైనారిటీ కుటుంబాలు ఇవాళ (ఆదివారం) టీడీపీలో చేరాయి. పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి సమక్షంలో ఈ చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది. కొత్తగా చేరిన వారికి బీటెక్ రవి స్వయంగా టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ.. 'వేంపల్లి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. గతంలో రిగ్గింగ్‌కు పాల్పడిన సతీష్ రెడ్డి కుటుంబాన్ని ధైర్యంగా అడ్డుకున్న చరిత్ర టీడీపీ కార్యకర్తలదే. ప్రజాస్వామ్యం గురించి సతీష్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదం' అని విమర్శించారు. అలాగే 'మా కార్యకర్తలను సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీలు చేసే వరకు విశ్రమించబోను. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే మా ఏకైక లక్ష్యం' అని బీటెక్ రవి స్పష్టం చేశారు. ఈ చేరికలతో పులివెందులలో టీడీపీ బలం మరింత పెరిగింది.

# సిసిఐ కేంద్రాల్లో వసూళ్ల దందా



చిలకలూరిపేట:– సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద గేట్ పాస్ పేరుతో రైతుల వద్ద క్వింటాళ్‌కు రూ. 20 చొప్పున వసూలు చేస్తున్నారని, లోడింగ్, అన్‌లోడింగ్ సందర్భంలోనూ ఇష్టారాజ్యంగా డబ్బులు పిండుకుంటున్నారని రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు అన్నారు. స్థానిక కేంద్రాన్ని సోమవారం పరిశీలించిన ఆయన రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పంట అమ్మకం కోసం రవాణా ఖర్చులు భరించి తాను ఉదయం వచ్చానని, సాయంత్రం ఐదు గంటలైనా కొనలేదని, ఇదే రోజు దిగుబతి చేసుకోకుంటే స్లాట్ బుకింగ్ రద్దవుతుందని సోలస గ్రామానికి చెందిన రైతు ఎం.వెంకటేష్, కె.వీరాంజనేయులు వాపోయారు. అనంతరం గోపాలరావు విలేకర్లతో మాట్లాడుతూ బయ్యర్లు ఏ సమయంలో వస్తారో ఎన్ని క్వింటాళ్లు కొంటారో, ఎంత ధర ఇస్తారో రైతులకు తెలియక గందరగోళపడుతున్నారని, నిబంధనల బోర్డులూ ఎక్కడా లేవని అన్నారు. తాగునీరు, కూర్చునే సదుపాయాలూ రైతులకు కల్పించలేదని విమర్శించారు. సిసి కెమెరాలు లేకపోవడంతో ఇష్టారీతిని కేంద్రం నిర్వహణ ఉందన్నారు. 10 రోజులుగా ఒక్క క్వింటాళ్‌నూ మద్దతు ధర రూ. 8110కు కొనలేదని, 20 శాతం వరకు తేమను అనుమతించాలనే నిబంధన అమలు కావడం లేదని చెప్పారు. దీనిపై యార్డు కార్యదర్శి, సూపర్వైజర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. యార్డు కార్యదర్శి రాయుడుతో మాట్లాడగా రైతులు తెచ్చిన పత్తిని త్వరగా అన్‌లోడ్ చేసుకుంటామని, తేమ శాతం ప్రకారం ధరలు ఇస్తామని, రైతులకు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.

పల్నాడు బాలోత్సవం నిర్వాహకులు కట్ట కోటేశ్వరరావు, ఎ.భాగ్యేశ్వరిదేవి, పల్నాడు జిల్లా జిసిడిఒ డి.రేవతి పలు సూచనలు చేశారు.

# శరవేగంగా జరుగుతున్న అమరావతి - బెల్లంకొండ రోడ్డు పనులను పరిశీలించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



- స్థానిక నాయకులతో కలిసి ధరణి కోట - మల్లాది గ్రామాల మధ్య రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే.
- రోడ్డు నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడంతో పాటు నాణ్యత లోపించకుండా చర్యలు తీసుకుంటామన్న ఎమ్మెల్యే.

–గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన రోడ్డును కూటమి ప్రభుత్వం నిధులను మంజూరు చేసి రోడ్డును పూర్తి చేస్తుందన్న ఎమ్మెల్యే.

–ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో పెదకూరపాడు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా కృషి చేస్తామన్న ఎమ్మెల్యే.

–ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా గుంటూరు జీటీ రోడ్డులో గుంతలు పూడ్చిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు పొడుస్తున్న అధికారులు
గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యాలకు కొంతమంది అధికారులు తూట్లు పొడుస్తున్నారని, ప్రజా సమస్యల గురించి వత్రాలు అందజేసిన చేయకుండా, ప్రభుత్వానికి సమస్యలను గాలికి రహదారుల్లో కనీసం చేయకపోవటం దేనికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుంటూరు మస్తాన్ దర్గా వద్ద ఏర్పడిన గుంతలను పూడ్చే నియోజకవర్గ ఎమ్మెల్యే



తాను ఎన్నిసార్లు విజ్ఞప్తులు, వినతి అధికారులు ఏ కారణంతో పనులు చెడ్డ పేరు తీసుకొచ్చేలాగా ప్రజా వదిలేశారని మండిపడ్డారు. ప్రధాన గుంతలు పూడ్చే ప్రయత్నం సంకేతమో అధికారులు చెప్పాలని డిమాండ్ చేస్తూ, సోమవారం జీటీ రోడ్డులో ప్రమాదకర స్థాయిలో కార్యక్రమాన్ని గుంటూరు పశ్చిమ శ్రీమతి గళ్ళా మాధవి స్వయంగా ప్రారంభించారు. అనంతరం గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ... గుంటూరు నగరానికి జీటీ రోడ్డు అత్యంత కీలకమైన ప్రధాన రహదారి అయినప్పటికీ గత సంవత్సరం నుంచి పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, రోజూ వందలాది వాహనాలు, బస్సులు ఈ మార్గం గుండా ప్రయాణిస్తుండటంతో ప్రజలు తీవ్రమైన ప్రమాదాలకు గురవుతున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పాట్ హోల్ ఫిల్లింగ్ కోసం ప్రభుత్వ నిధులతో ప్యాచ్ వర్క్ చేసినప్పటికీ, ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని, కొత్త రోడ్డు మంజూరు, పాట్ హోల్ ఫిల్లింగ్ కోసం ఆర్ అండ్ బి, మున్సిపల్ కార్పొరేషన్, కలెక్టర్, కమిషనర్,

సీఎస్ స్థాయివరకు అనేకసార్లు వినతులు ఇచ్చినా స్పందన లేకపోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా తన సొంత నిధులతో కంకర, డస్ట్ తెప్పించి ఈరోజు గుంతలు పూడ్చే శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. తాను స్వయంగా స్కూటీపై వెళ్లినప్పుడు కూడా ఈ గుంతల వల్ల ప్రమాదానికి గురయ్యానని, ఇక సామాన్య ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. ఖాళీస్థలాలు, వీధి కుక్కల బెడద, వీధి దీపాలు, డ్రైన్లు వంటి సమస్యలపై కూడా ఎన్నిసార్లు కోరినా అధికారుల నుంచి నిర్లక్ష్యమే ఎదురవుతోందని విమర్శించారు. ప్రజా ప్రతినిధిగా సమస్యలను లేవనెత్తడం తన బాధ్యత అని, ఆర్డర్లు వేయడం తన విధానం కాదని స్పష్టం చేస్తూ, చిన్న చిన్న సమస్యలను అయినా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అధికారులను కోరారు. త్వరితగతిన జీటీ రోడ్డుకు పూర్తిస్థాయి శాంక్షన్ మంజూరు చేసి తారుతో నిర్మాణం చేసి ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేశారు. అధికారులు ముందుకొచ్చి బాధ్యతగా పని చేయకపోతే ఇలాగే ప్రజల తరఫున తాము బరిలోకి దిగుతామని హెచ్చరించారు.

# నాడు విధ్వంసం.. నేడు అభివృద్ధి వికాసం

- అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- రూ. 1.46 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



రాష్ట్రంలో గత ఐదేళ్లలో జగన్ విధ్వంస పాలన నుంచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వికాసం వైపు పయనిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సోమవారం స్థానిక రాహుల్ గాంధీ నగర్, మద్దిరాల కాలనీ, మంగళదాస్ నగర్ ప్రాంతాల్లో రూ. 1.46 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే రూ. 26 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని అన్నారు. పేద వర్గాలు నివసించే ప్రాంతాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు అధిక శాతం నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. గత జగన్ ప్రభుత్వంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాలను పట్టించుకోలేదన్నారు. కొన్ని ప్రాంతాల్లో కనీసం మురుగు కూడా తీయని పరిస్థితి ఉండేది స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని డివిజన్లలో అభివృద్ధికి పునాదులు వేశామని తెలిపారు. భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయని, మురుగునీరు రోడ్లపై నిలుస్తుందని చెప్పారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు వెళుతున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షైక్ షాజీలా, కార్పొరేటర్ రెహానా, వెల్చూరి కిరణ్, సయ్యద్ అన్వార్, పిచ్చిరెడ్డి,డివిజన్ అధ్యక్షులు పఠాన్ జాబి, మొవ్వ శైలజ, చట్టు కనకరావు, బెళ్ళ వెంకటేశ్వరరావు, ధరణి కోటా వెంకటేశ్వరరావు, అనిల్, వసు ఖాసీం బాబు, బషీ, లక్ష్మీనారాయణ, యడ్లపాటి రమాదేవి, సాంబశివరావు, అంకమ్మదాసు, నూర్, ఇమ్రాన్, మాష్టానరావు, సుభాని, డేవిడ్, రాకేష్, దిలీప్,కోటి, మహేష్ తదితరులు పాల్గొన్నారు .

# నిర్ణీత సమయంలో ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తున్నాం.-

## గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ ఐపిఎస్ గారు



ఈరోజు (సోమవారం -08.12.2025) గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో **నిర్వహించిన** PGRS కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపిన జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ ఐపిఎస్ గారు,.

- PGRS లో ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలు, పలు మోసాలకు సంబంధించిన సమస్యలు, బెదిరింపులు, ఆక్రమణలు వంటి పలు అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు పోలీస్ అధికారులకు అందజేయగా, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని పరిష్కరించే పోలీస్ అధికారులకు వాటిని రిఫర్ చేయడం జరిగింది.

- PGRS లో వచ్చిన మహిళలు, వృద్ధులకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం పట్ల ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో విచారణ వేగవంత చేసి, చట్ట ప్రకారం వారికి న్యాయం చేయాలని పోలీస్ అధికారులకు ఎస్పీ గారు సూచించారు.

-PGRS లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, సాధ్యమైనంత వరకు చట్ట పరిధిలో ప్రతి ఫిర్యాదును పరిష్కరించడానికి చూస్తున్నామని, జిల్లా కేంద్రంలో సీఐ స్థాయి అధికారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న PGRS సెల్ ద్వారా ప్రతి సోమవారం వస్తున్న ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్లకు ఆన్లైన్ ద్వారా పంపించి, అక్కడికక్కడే ప్రజలకు నిర్ధారణ పత్రం అందిస్తున్నామని, అదే విధంగా సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించడానికి వారు తీసుకున్న చర్యల గురించి కూడా నివేదిక కోరుతున్నామని ఎస్పీ గారు తెలిపారు.

-PGRS లో తమ సమస్యలపై అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలకు, వాటిని రాసిపెట్టడంలో సహాయ సహకారాలు అందించడానికి శిక్షణ పొందిన పోలీస్ సిబ్బందిని కూడా నియమించడం జరిగిందనీ ఎస్పీ గారు తెలిపారు.

-PGRS కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదు దారుల్లో ముసలి వారు, వీల్ చైర్ లో ఉన్నవారు, నడవలేని వారి వద్దకు CCS డిఎస్పీ మధుసూదన్ రావు గారు నేరుగా వెళ్లి, వారి ఫిర్యాదులు స్వీకరించారు.

- ఈ కార్యక్రమంలో గౌరవ ఎస్పీ గారితో పాటు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ GV రమణమూర్తి గారు, డీఎస్పీలు బెల్లం శ్రీనివాస్ గారు(ట్రాఫిక్), శ్రీనివాసరెడ్డి గారు(మహిళా పోలీస్ స్టేషన్), మధుసూదన్ రావు గారు(CCS), PGRS సీఐ బిలాలుద్దీన్ గారు, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. .

# అనాథాశ్రమ పిల్లలకు అమృత హెల్త్ స్కీమ్

ప్రభుత్వ గుర్తింపు పొందిన అనాథాశ్రమాల్లో నివసిస్తున్న అనాథ పిల్లల సంక్షేమం దృష్టి డా. ఎన్టీఆర్ వైద్యసేవ / అమృత హెల్త్ స్కీమ్ ను అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అమృత హెల్త్ కార్డులను చిన్నారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన 39 మంది లబ్దిదారులకు ప్రత్యేక అమృత హెల్త్ కార్డులు ముద్రించి పంపిణీ చేయడం జరిగిందన్నారు. డా. ఎన్టీఆర్ వైద్యసేవ గుర్తింపు పొందిన నెట్వర్క్ ఆసుపత్రుల్లో పూర్తిగా నగదు రహిత (క్యాష్లెస్) వైద్యం అందుతుందని, మొత్తం 3257 శస్త్రచికిత్సలు / చికిత్సా విధానాలకు అర్హత ఉందన్నారు. సంబంధిత



అనాథాశ్రమాల ద్వారా సరళమైన రిఫరెల్ విధానం ఉంటుందని చెప్పారు. లబ్ధిదారులకు సమయానుకూలంగా, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

అనాథాశ్రమాల్లోని అనాథ పిల్లలకు ఉచితంగా అధునాతన వైద్యం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. వివరాలు, సహాయం కోసం గుంటూరు జిల్లా డా. ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయాధికారిని సంప్రదించవచ్చని సూచించారు. అనాథ పిల్లల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మంచి పథకాల్లో అమృత్ ఆరోగ్య పథకం ఒకటని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, డా. ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయ అధికారి విజయ్ పాల్గొన్నారు.

# జేకే ఆర్ ఆధ్వర్యంలో 163వ రోజుకు రిలే నిరసన దీక్ష




రాజధాని రైతుల కోసం రిలే నిరసన దీక్ష కార్యక్రమాన్ని గత 163 రోజుల నుంచి నిడుముక్కల గ్రామం తాటికొండ మండలం గుంటూరు జిల్లా నందు ఆయన రిల్లే నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతుల గురించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సెకండ్ ల్యాండింగ్ పూలింగ్ కింద నష్టపోయిన రియల్ ఎస్టేట్ ప్రమోటర్స్ కు నష్ట పరిహారం చెల్లించాలని, రైతులకు ఒక ఎకరానికి రూ. ఒక కోటి లేదా గవర్నమెంట్ వాల్యూయేషన్ ప్రకారం నాలుగు శాతం, 1250 గజాలు భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో కూడా ప్రభుత్వం ఏర్పడినప్పుడు రాష్ట్ర ప్రజలకు అనేక పథకాలు చెప్పి ఇబ్బందులు పెట్టి మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. అన్ని పార్టీలకు మద్దతుగా ఈ రిలే నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గతంలో కూడా టిడిపి ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మేలుకొని రాజధాని రైతులకు తగ్గిన న్యాయం చేయాలని ఏ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు. జనం కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని గత 163 రైతులను కూడా మోసం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పైబడిన కూడా రాజధాని రైతులకు ఎక్కడ న్యాయం జరగలేదని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క రాజధాని రోజుల నుంచి ఈ రిల్లే నిరసన దీక్షలో రైతులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు మద్దతు తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజధాని ప్రాంతం ఎక్కడ ఉంది దానిని ఎక్కడ తెలపాలి కూడా తెలియని పక్షంలో ఆయన పరిపాలన సాగించారని తెలిపారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర కావస్తున్నా రైతులకి రైతుకు ప్రభుత్వం వెంటనే స్పందించి తగ్గిన నష్టపరిహారం చెల్లించే వరకు ఈ రిలే నిరసన దీక్ష ఆగదని ఆయన తెలిపారు. ఆ పార్టీ వచ్చినప్పుడు ఈ పార్టీ వచ్చినప్పుడు అనేక రకాలుగా రాష్ట్ర ప్రజలను, రైతులను అనేక రకాలుగా కూడా ఎక్కడ కూడా న్యాయం జరగలేదని అన్నారు ఆ పార్టీ వచ్చినప్పుడు ఒకసారి ఈ పార్టీ వచ్చినప్పుడు ఇంకోసారి అనేక రకాలుగా ప్రజలకు మాటలు చెప్పి అధికారంలోకి రాగానే వాళ్ల గురించి మర్చి పోతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు తగిన న్యాయం చేసే వరకు నా రిల్లే నిరసన దీక్ష కార్యక్రమం కొనసాగుతూనే ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న రైతులు ఆయనకు మద్దతు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయ ఉద్యోగులు అందిచే పీజీఆర్ఎస్ అర్జీల ఎండార్స్మెంట్ లపై ఉద్యోగి పేరు , సచివాలయం వివరాల రబ్బర్ స్టాంప్ వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల బయోమెట్రిక్ హాజరు శాతం మెరుగుపరిచేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. విజయలక్ష్మి మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ జ్వరాల లక్షణాలు, చికిత్స, అనుసరించాల్సిన ఇతర పద్ధతులను వివరించారు. పొలం పనులకు వెళ్లే వారు రబ్బరుతో తయారుచేసే షూలు ధరిస్తే మంచిదని, పాత మంచాలు, పరుపులు, దిండ్లు వారానికి ఒకసారి శుభ్రం చేసుకోవడం మంచిదన్నారు, నివాసం ఉండేచోట ఎలుకలు సంచరించకుండా చూసుకోవాలన్నారు. నేలపై నిద్రించే సమయంలో దుప్పట్లు ఉపయోగించాలన్నారు. రాత్రి వేళల్లో ఒంటిని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించటం తదితర ముందస్తు జాగ్రత్త చర్యలను పాటించాలని సూచించారు.
సమావేశంలో జడ్పీ సీఈవో వి జ్యోతి బసు , సీపిఓ శేషశ్రీ, జిల్లా హౌసింగ్ పీడీ ప్రసాదు, డ్వామా పీడి శంకర్ పాల్గొన్నారు.

# స్వీయ-అభివృద్ధి, వ్యక్తిత్వ నిర్మాణానికి యువజనోత్సవాలు దోహదం.

- ఆకాశమే హద్దుగా ఎదగాలి.
- క్రీడలు, సాంస్కృతిక అంశాలు జీవితంలో భాగం కావాలి.
- సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు గొప్ప అవకాశం.
- ఇన్చార్జి ఉపకులపతి ఆచార్య కే. గంగాధర్ రావు




విద్యార్థులలో నాయకత్వం, పరస్పర సహకారంతో పాటు స్వీయ-అభివృద్ధి మరియు వ్యక్తిత్వ నిర్మాణానికి యువజన ఉత్సవాలు దోహదపడతాయని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధర రావు అన్నారు.
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల యువజన ఉత్సవాల ప్రారంభ కార్యక్రమం సోమవారం జరిగింది. వర్సిటీ క్రీడా మైదానంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక ద్వారా వర్సిటీ యువజన ఉత్సవాలను ఆచార్య కంచర్ల గంగాధర రావు ప్రారంభించి మాట్లాడుతూ....
విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక అంశాలు ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలని సూచించారు. వనరులను సద్వినియోగం చేసుకొని ఆకాశమే హద్దుగా విద్యార్థులు ఎదగాలని కోరారు. తరగతి గదిలో విద్య, పరిశోధన అంశాలపై ప్రావీణ్యం సంపాదించిన, తమలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు యువజన ఉత్సవాలు సహకారం అందిస్తాయని చెప్పారు.యువతలో జాతీయ సమైక్యత, మత సామరస్యం, సోదరభావం, ధైర్యం మరియు సాహసం అనే భావనను ప్రచారం చేయడం ఈ యువజనోత్సవం లక్ష్యం గా ఉండాలని కోరారు. విశిష్ట అతిథిగా హాజరైన ప్రముఖ మిమిక్రీ కళాకారుడు కాసుల కృష్ణంరాజు మాట్లాడుతూ నేటి యువతకు స్ఫూర్తి ప్రదాతగా స్వామి వివేకానంద నిలుస్తారని అన్నారు. ఈరోజు మనది కాకపోతే, రేపు మనది అవుతుందని స్వామి వివేకానంద చెప్పిన సూక్తులను ఆయన వివరించారు. యువ విద్యార్థుల సృజనాత్మక శక్తి మరియు ఉత్సాహాన్ని ప్రదర్శించడానికి యువజన ఉత్సవాలు కేంద్ర బిందువుగా నిలుస్తాయని చెప్పారు. అనంతరం పలు సినీ హీరోల డైలాగులను అనుకరించారు.వర్సిటీ రెక్టార్ ఆచార్య శివరాం ప్రసాద్ మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు సాంస్కృతిక కార్యక్రమాలు తోడ్పాటున అందిస్తాయన్నారు. అన్ని రంగాల్లో విద్యార్థులు రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యా పరిశోధన అంశాలతో పాటు క్రీడలు, సాంస్కృతిక అంశాలకు విశ్వవిద్యాలయం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడుతూ వర్సిటీ ప్రతిష్ట ను పెంచే విధంగా విద్యార్థులు అడుగులు వేయాలని కోరారు. అంకిత భావం కలిగి, సోదర భావంతో మెలిగి సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని చెప్పారు. యువజన ఉత్సవాలలో వివిధ పోటీలలో మాదే ప్రథమ బహుమతి అన్నట్లు పోటీ పడాలని చెప్పారు. పాలకమండలి సభ్యులు ఆచార్య కే

సుమంత్ కుమార్ మాట్లాడుతూ.. యువజన ఉత్సవాలు ప్రతి విద్యార్థి జీవితంలో ఒక మైలు రాయిగా, జ్ఞాపకంగా ఉండాలని కోరారు. క్రమశిక్షణతో, కళాత్మక నైపుణ్యంతో ముందుకు సాగాలని చెప్పారు. యువజన ఉత్సవాలు ప్రతి ఒక్కరిలో ఉత్తేజం నింపాలని తెలిపారు. విజయాన్ని ఒక్కసారిగా అందుకోలేరని, ఓటమి విజయానికి తొలి మెట్టుగా భావించాలని సూచించారు.
యువజన ఉత్సవాల కోఆర్డినేటర్ ఆచార్య ఎస్. మురళీమోహన్ మాట్లాడుతూ.. మూడు రోజులపాటు కనుల పండుగగా జరిగే యువజన ఉత్సవాలలో మ్యూజిక్, డాన్స్, లిటరరీ ఈవెంట్స్, థియేటర్, ఫైన్ ఆర్ట్స్ వంటి అంశాలలో పోటీలు
జరుగుతున్నాయని చెప్పారు. సుమారు 22 కళాశాలల నుండి 400 మంది విద్యార్థులు యువజన ఉత్సవాలలో ఆయా పోటీలకు హాజరయ్యారని చెప్పారు.వర్సిటీ ఆర్ట్స్ అండ్ లా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం. సురేష్ కుమార్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. వీరయ్య, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి పి ఎస్ పాల్ కుమార్, ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య తేజో మూర్తి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఆచార్య ఎన్ వి కృష్ణారావు, ఆచార్య ఎం త్రిమూర్తి రావు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్రాంతి నుంచి అన్ని సేవలూ ఆన్ లైన్ లోనే

ఆర్టీసీలో సేవలు మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకోండి డ్రోన్ సేవలు మరింత విస్తృతపరచాలి ఆ ర్టీ జీ ఎ స్ సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు అమరావతి: వచ్చే సంక్రాంతి నుంచి రాష్ట్రంలో పౌరులకు అన్ని సేవలూ ఆన్‌లైన్‌లోనే అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ దిశగా ఆయా శాఖలన్నీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్టీజీఎస్ పై సీఎం సోమవారం సమీక్ష నిర్వహించారు. సంక్రాంతి నుంచి ప్రజలకు అన్ని సేవలు ఆన్ లైన్‌లోనే అందజేయాలన్నారు. ఆన్‌లైన్‌లో సేవలు అందించడం ద్వారా ప్రజలకు సేవలు పారదర్శకంగా అందడంతో పాటు వారిలో ప్రభుత్వ పని తీరు పట్ల సంతృప్త స్థాయి పెరుగుతుందన్నారు. ఇప్పటికీ కొన్ని శాఖలు భౌతికంగానే సేవలందిస్తున్నాయని అలాంటి శాఖలు వెంటనే తమ పంథా మార్చుకుని ప్రజలకు ఆన్‌లైన్‌లో సేవలందించేలా ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలకు కావాల్సిన ప్రభుత్వ సేవలన్నీ, ప్రభుత్వ కార్యాలయాలకు తిరగనవసరం లేకుండా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందజేస్తున్నామని, దీనిపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చెప్పారు. రిజిస్ట్రేషన్ల అనంతరం డాక్యుమెంట్లు కొరియర్ ద్వారా నేరుగా సంబంధిత వ్యక్తుల ఇళ్లకే పంపే ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్టీసీ సేవలు మరింత మెరుగయ్యేలా చూడాలన్నారు.




బస్టాండు ప్రాంగణం, పరిసరాలు, టాయ్‌లెట్ల వద్ద పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు ఉండాలని సీఎం అన్నారు. డ్రోన్ సేవలు మరింత విస్తృత పరిచాలని, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. భవిష్యత్తులో డ్రోన్ల ఉపయోగం గణనీయంగా
పెరుగుతుందన్నారు. పురుగు మందుల వినియోగం తగ్గించేందుకు డ్రోన్లను ఎలా వాడుకోవచ్చోననే అంశంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్యం నిర్వహణ ద్వారా వ్యాధుల వ్యాప్తి లేకుండా చేయవచ్చని తెలిపారు. కొన్ని జిల్లాల్లో కొంతమంది అధికారులు మంచి కార్యక్రమాల్ని అమలు చేస్తున్నారని... అలాగే కొందరు అవలంభించే మంచి పద్ధతులను గుర్తించి మిగిలిన జిల్లాల్లో కూడా అమలయ్యేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమీక్షలో సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి సి ఎం ఆర్ ఫ్ నుండి కొల్లూరు మండలం

ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF)నుండి కొల్లూరు మండలం మొసలిపాడు గ్రామానికి చెందిన బోరుగడ్డ ఎస్తేరురాణీ గారు అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ (LOC) చికిత్స కోసం బిల్ ని వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా CMRF కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి LOC



రూపం లో రూ. మొసలిపాడు గ్రామంబోరుగడ్డ ఎస్తేరురాణీ గారికి 2,50,000 /- మంజూరు చేసి ఉన్నారు. మంజూరం అయిన మొత్తాన్ని కుటుంబ సభ్యులకు LOC రూపం లో అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు గారు.

# జాతీయస్థాయి యోగా పోటీలకు వేదిక కానున్న బాపట్ల నియోజకవర్గం.




ప్రతిష్టాత్మకంగా నిర్వహించి యోగా విశిష్టతను ప్రపంచానికి చాటి చెబుదాం...

బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు..

బాపట్ల మండలం జిల్లెళ్లమూడి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన జిల్లెళ్లమూడి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం డిసెంబర్ 27,28,29 తేదీలలో శ్రీ విశ్వజననీ పరిషత్ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యోగ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయస్థాయి యోగాసన పోటీలు జరగనున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి చేయాల్సిన ఏర్పాట్లను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు గారు మాట్లాడుతూ బాపట్ల మండలం జిల్లెళ్లమూడి గ్రామంలో జాతీయస్థాయి యోగాసన పోటీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నామని బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పేర్కొన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఎంపిక కాబడిన అభ్యర్థులు ఈ పోటీలకు తరలి రానున్న నేపథ్యంలో వారికి వసతి,బస, భోజనం తదితర ఏర్పాట్లు అదేవిధంగా పోటీలు జరిగే ప్రదేశం, సభాస్థలి వంటి వివిధ ఏర్పాట్లపై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు గారు సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున పలువురు మంత్రులు, అతిధులను ఆహ్వానించి , ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం ద్వారా యోగ విశిష్టతను మరో మారు సమాజానికి చాటిచెప్పే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఆంధ్ర యోగ అసోసియేషన్ అధ్యక్షులు కళ్ళం హరినాద్ రెడ్డి, కార్యదర్శి అల్లాడి రవికుమార్, వివేకా సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష్ణ, ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం, శీలం శ్రీనివాసరావు, రెడ్డి నాగరాజు, డాక్టర్ సిద్ధార్థ, వీరభద్ర రావు, పిన్ని బోయిన శ్రీమన్నారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నరసరావుపేట పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే చదలవాడ ముందడుగు...



నేడు నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు, దీనిలో భాగంగా నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ 25 వార్డు 31 వ వార్డు 50 లక్షల రూపాయలతో డ్రమ్స్ మరియు సిసి రోడ్లకి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు కూటమి ప్రభుత్వం పట్టణం మరియు గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు, కోట్ల రూపాయల ఖర్చు చేసి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు, గత ప్రభుత్వంలో అభివృద్ధి పూర్తిగా కుంటు పడడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పగ్గాలు చేపట్టిన దగ్గర నుండి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకెళ్తుందని ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు అన్నారు రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తానని చదలవాడ అరవింద్ బాబు తెలిపారు,కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట నాయకులు కార్యకర్తలు మరియు మున్సిపాలిటీ సిబ్బంది డి.ఈ

## ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ,ఎమ్మెల్యే చదలవాడ చేతుల మీదుగా మంత్రి వర్చువల్గా ఔషధ నియంత్రణ కార్యాలయం నూతన ప్రారంభం ...



వివరాల్లోకెళ్తే నేడు ఉదయం నరసరావుపేట లింగం గుంట్ల నందు పల్నాడు జిల్లా 69 లక్షల రూపాయల వ్యయంతో ఔషధ నియంత్రణ అధికార నూతన కార్యాలయానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ వర్చువల్గా పాల్గొని ప్రారంభించారు, అనంతరం చదలవాడా అరవింద్ బాబు మాట్లాడుతూ, ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు నరసరావుపేట పట్టణంలో ఔషధ నియంత్రణ కార్యాలయం ఇంతవరకు లేకపోవడం దురదృష్టకరం, ఇప్పటివరకు ప్రైవేట్ భవనంలో ఉ ఒడడం జరిగింది, అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ భవనాల్లో ఉండాలని సంకల్పం తో పనిచేస్తుందని అన్నారు ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, ప్రభుత్వంలో డ్రగ్ కంట్రోల్ వ్యవస్థ చాలా కీలకమైందని అని అన్నారు ప్రజలకు క్వాలిటీ డ్రగ్స్ అందేలా చర్యలు తీసుకోవాలి అధికారులను కోరారు, ఇక మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు చేస్తున్న కృషిని కొనియాడారు, పట్టణ గ్రామాలను ఉదయం పరిశుభ్రతలో ముందడుగు వేస్తున్నారని, అలాగే ఆరోగ్యం పట్ల ప్రభుత్వ ఆస్పటల్ అభివృద్ధిలో మీరు ముందున్నారని ఆయన అభినందించారు, ఇక చదలవాడ అరవింద్ బాబు ప్రభుత్వం యొక్క లక్ష్యాన్ని నెరవేర్చడమే మా బాధ్యత అని మంత్రికి వివరించారు కార్యక్రమంలో, నరసరావుపేట డ్రగ్ ఇన్స్పెక్టర్ ఇన్చార్జి మంగమ్మ,ఏరియా హాస్పిటల్ చైర్మన్ లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్, సుబ్బరాయుడు గుప్తా, మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్,హోల్సేల్ రిటైల్ షాపు ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు

# మరో బల్దియాగా విశాఖ!

విశాఖ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. జగన్ సర్కార్ విశాఖను పాలన రాజధానిగా ప్రకటించింది. కానీ ఎటువంటి అభివృద్ధి చేయలేదు. రుషికొండపై భవనాలు నిర్మించింది. కానీ అవి ఎందుకు నిర్మించిందో మాత్రం చెప్పలేదు. కూటమి ప్రభుత్వం అలా కాదు. విశాఖ నగరానికి పెద్ద ఎత్తున ఐటీ పరిశ్రమలను తెస్తోంది. మిగతా ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు అవుతున్నాయి. ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుంది. అనుబంధ పరిశ్రమలు సైతం పెద్ద ఎత్తున తరలివస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో విశాఖ నగరాన్ని మరింత విస్తరించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ తరహాలో బల్దియా చేయాలనుకుంటోంది. తాజాగా వివిధ నియోజకవర్గాల్లో ఉన్న 70 పంచాయితీలను మహా విశాఖ నగరపాలక సంస్థలు విలీనం చేసేందుకు నిర్ణయం తీసుకుంది.

**ఎదుగుతూ వస్తున్న నగరం..**

విశాఖ నగర ప్రస్థానం చూస్తే మాత్రం క్రమేపి ఎదుగుతూ వస్తోంది. అయితే వైసిపి హయాంలో జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టిపెట్టారు విశాఖపట్నం పై.. అయితే అది అభివృద్ధి పరంగా రాజకీయంగా తన ముద్ర చాటుకునేందుకు విశాఖను వేదికగా చేసుకున్నారు. ఎప్పుడు హడావిడితో నడిచేది వైసిపి హయాంలో విశాఖ నగరంలో. ప్రాంతీయ సమన్వయకర్తలతో పాటు వైసీపీ నేతల తాకిడి అధికంగా ఉండేది. దీంతో నగరవాసులు ఒక రకమైన ఆందోళన కనిపించేది. ఆ హడావిడి కి తగ్గట్టు ఎటువంటి అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవు.. పైగా కొంతమంది వైసీపీ నేతలపై పెద్ద ఎత్తున భూకబ్జా ఆరోపణలు వచ్చాయి. ఆంధ్ర యూనివర్సిటీ భూముల్లో ప్రైవేట్ సంస్థల ఎంట్రీ అప్పట్లో జరిగింది. ఈ పరిణామాల క్రమంలో విశాఖ ప్రజలు చాలా



ఆందోళనకు గురయ్యారు. అభివృద్ధి జరగకపోగా నగరంలో ఈ గందరగోళ పరిస్థితులు ఏమిటి అని ఎక్కువమంది ప్రశ్నించారు.

**గ్రేటర్ పరిధిలోకి అన్ని పంచాయతీలు..**

మొన్నటి ఎన్నికల్లో విశాఖలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ప్రజల్లో ఉన్న ఆందోళన కారణం. దానిని గుర్తించింది కూటమి ప్రభుత్వం. ఎటువంటి ఆర్భాటాలకు పోకుండా విశాఖను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం విశాఖలో ఉన్న ప్రాంతాలన్నింటినీ గ్రేటర్ పరిధిలోకి తెచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. ఇటు భీమిలి, అటు గాజువాక, పెందుర్తి పరిధిలో ఉన్న అన్ని పంచాయితీలు గ్రేటర్లో విలీనం కానున్నాయి. ఇటీవల పంచాయతీలు చేర్పుల మార్పులకు సంబంధించి ప్రభుత్వం ఉన్న నిషేధాన్ని తొలగించింది. దీంతో టీడీపీ ఎమ్మెల్యేలు ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి ఇచ్చారు. పంచాయితీ ఎన్నికల నిర్వహణకు ముందే ఈ 70 పంచాయితీలు గ్రేటర్ పరిధిలోకి రానున్నాయి. అయితే పరిస్థితి చూస్తుంటే మున్ముందు అటు విజయనగరం, ఇటు అనకాపల్లి పరిధిలో సైతం చాలా ప్రాంతాలు విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చి పరిస్థితి అయితే ఉంది. అదే జరిగితే గ్రేటర్ విశాఖ మరో బల్దియా కావడం ఖాయం

# వైసీపీకి షాక్. ఆ రెండు ఫ్యామిలీలు గుడ్ బై!

ఏపీలో వచ్చే ఏడాది కీలక రాజకీయ పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున నేతలు గుడ్ బై చెబుతారని ప్రచారం నడుస్తోంది. 2024 ఎన్నికల ఫలితాలు వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు అవుతోంది. కానీ క్షేత్రస్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుంజుకునే పరిస్థితి లేదు. పైగా రోజురోజుకు ఆ పార్టీ బలహీనపడుతోంది. ఆ పార్టీకి చెందిన నేతలు యాక్టివ్ కావడం లేదు. కేసులతో పాటు అరెస్టులకు భయపడి ఎక్కువగా నియోజకవర్గాలకు దూరంగా ఉంటున్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం పట్టువదలని విక్రమార్కుడిగా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఆయన క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యకు రావడం లేదన్న విమర్శ ఉంది. గత ఎన్నికల్లో ఎదురైన పరిణామాలను



గుణపాఠాలుగా మార్చుకో లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో ఆయన వెన్నంటి నడిచిన చాలా కుటుంబాలు ఇప్పుడు బయటకు వెళ్లిపోయేందుకు సిద్ధపడుతున్నట్లు ప్రచారం సాగుతోంది.సీనియర్ నేత కుటుంబం..వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి 2024 ఎన్నికల వరకు చాలా కుటుంబాలు ఆయన వెంట నడిచాయి. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం ఆ నలుగురికి తప్ప తన వెంట నడిచిన వారికి గుర్తింపు ఇవ్వలేదు. అటువంటి వారిలో మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి ఒకరు. వైయస్ రాజశేఖర్ రెడ్డి కి సమకాలీకులు. ఆయనపై ఉన్న అభిమానంతో జగన్మోహన్ రెడ్డి వెంట రాజకీయంగా అడుగులు వేశారు. అయితే ఆయన సీనియారిటీని, సిన్సియారిటీని జగన్ గౌరవించలేదు. ఆయన సలహాలు సూచనలను సైతం పాటించడం లేదు. అందుకే మేకపాటి రాజమోహన్ రెడ్డి పార్టీకి గుడ్ బై చెప్పేందుకు ఒక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాజమోహన్ రెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డి మంత్రిగా ఉండేవారు. గౌతమ్ రెడ్డి అకాల మరణంతో మరో కుమారుడు విక్రమ్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యారు. మొన్నటి ఎన్నికల్లో తండ్రీ కొడుకులు ఇద్దరు పోటీ చేశారు. ఇద్దరికీ ఓటమి తప్పలేదు. అయితే కోటరీ మాటలు వింటున్నారని.. ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకోలేదని జగన్మోహన్ రెడ్డి పై ఇటీవల ఆరోపణలు చేశారు రాజమోహన్ రెడ్డి. ఆయన ఒక నిర్ణయానికి వచ్చి ఈ వ్యాఖ్యలు చేసినట్లు ప్రచారం సాగుతోంది. అసంతృప్తిలో ఆళ్ల ఫ్యామిలీ..మరోవైపు అళ్ల ఫ్యామిలీ సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోం

ది. రామ్ కి గ్రూపుల సమస్త అధినేత అయిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్నారు. ఆయన సోదరుడు ఆళ్ళ రామకృష్ణారెడ్డి తో సహా వైసీపీలో చేరారు. 2014 ఎన్నికల్లో నరసరావుపేట పార్లమెంట్ స్థానం నుంచి గెలిచారు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి. అదే సమయంలో ఆయన సోదరుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి మంగళగిరి నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. అయితే అన్న అయోధ్య రామిరెడ్డి ఓడిపోయారు. తమ్ముడు రామకృష్ణారెడ్డి గెలిచారు. 2019 ఎన్నికల్లో ఆళ్ల రామకృష్ణారెడ్డికి మాత్రమే టికెట్ ఇచ్చారు జగన్. రామకృష్ణారెడ్డి మంగళగిరి నుంచి రెండోసారి గెలవడం.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మంత్రి పదవి తప్పదు అని అంచనా వేసుకున్నారు. కానీ ఆళ్ళ రామకృష్ణారెడ్డికి ఛాన్స్ ఇవ్వలేదు జగన్మోహన్ రెడ్డి. అయితే 2020లో అయోధ్య రామిరెడ్డికి రాజ్యసభ పదవి ఇచ్చి చేతులు దులుపుకున్నారు జగన్.

చాన్స్ లేకుండా చేసి..2014 నుంచి 2019 వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విపక్షంలో ఉంది. ఆ సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు నడపడంలో ఆళ్ల రామకృష్ణారెడ్డి పాత్ర ఉంది. అప్పట్లో టిడిపి ప్రభుత్వ విధానాలపై న్యాయపోరాటం చేసేవారు రామకృష్ణారెడ్డి. దాని సత్ఫలితాలు వచ్చాయి. పార్టీ వృద్ధికి దోహదపడ్డాయి. అటువంటి వ్యక్తికి వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాధాన్యత లేకుండా పోయింది. 2024 ఎన్నికల్లో టికెట్ ఇచ్చేందుకు కూడా అంగీకరించలేదు జగన్. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన రామకృష్ణారెడ్డి షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ తిరిగి ఎలాగోలా ఆయనను వైసీపీలోకి రప్పించారు. కానీ ఇప్పుడు వైసిపి ఓడిపోవడంతో ఆళ్ల రామకృష్ణారెడ్డికి ఎటువంటి పార్టీ బాధ్యతలు అప్పగించలేదు. రామిరెడ్డి రాజ్యసభ పదవీకాలం వచ్చే ఏడాది జూన్ తో ముగియనుంది. దీంతో ఆళ్ల ఫ్యామిలీ సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## తన శాఖల ఉద్యోగుల కళ్ళల్లో ఆనందాన్ని తెచ్చిన పవన్ కళ్యాణ్

పవన్ కళ్యాణ్ నిన్న నిర్వహించిన మాటామంతి కార్యక్రమం ఎంతో అద్భుతంగా ఉంది. ఉద్యోగులతో ఈ విధంగా జరిగిన చర్చను ఇప్పటివరకూ చూడలేదు. పంచాయితీ రాజ్, గ్రామాణాభివృద్ధి శాఖలో ఇంతటి సంస్కరణలు, అభివృద్ధి ఎప్పుడూ చూడలేదు. పల్లెపండుగ, తిరంగ ఉత్సవాలు, గ్రామాలకు నిధులు, క్లస్టర్ విధానాలు రద్దు చేసి.. పంచాయితీలకు సర్వ స్వతంత్రంగా తీసుకొచ్చాడు



పవన్. గ్రేడ్లుగా పంచాయితీలను చేసి ప్రతీ పంచాయితీకి ఉద్యోగులు, వారి గ్రేడ్లు అమలు చేసి వారికి భరోసా కల్పించడం.. మ్యాజిక్ డ్రైన్లు తీసుకురావడం.. జలజీవన్ కింద రక్షిత మంచినీటి సరఫరాను అన్ని గ్రామాలకు అందించడం.. 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులను నేరుగా పంచాయితీలకు చెప్పడం.. ఇలా తన శాఖలకు జవసత్వాలను పవన్ కళ్యాణ్ తీసుకొచ్చారు.

దీనికి తోడు నిన్న జరిగిన మాటా మంతీ చూశాక.. ఉద్యోగుల కళ్లల్లో ఆనందం కనిపించింది. ఎంత ట్రాన్స్ పరెంట్ గా పనిచేస్తున్నాడనానికి ఇదే ఒక గొప్ప ఉదాహరణ.మాటా మంతీ కార్యక్రమం అధికారులను, ఉద్యోగులను కలగలిపి అధికారులు, ఉద్యోగులను కలిపి చిట్ చాట్ చేయడం.. తాను అందులో ప్రత్యక్షంగా పాల్గొని వారి గొంతుకను వింటూ సమస్యలను పరిష్కరించడం నిజంగా పవన్ కళ్యాణ్ చేసిన పని ఇప్పటివరకూ చూడలేదు.

# ఆరో స్థానంలో చంద్రబాబు - పవన్, లోకేష్ ర్యాంకులు ఎంత..!?



ఫైళ్ల క్లియరెన్స్ లో మంత్రుల పని తీరును సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఫైళ్ల క్లియరెన్స్ లో వేగం పెంచాలని నిర్దేశించారు. శాఖల వారీగా మంత్రుల వద్దకు వస్తున్న ఫైల్స్.. వాటి క్లియరెన్స్ కు తీసుకుంటున్న సమయం.. ఏ మంత్రి వద్ద ఎన్ని ఫైల్స్ పెండింగ్ లో ఉన్నాయనే అంశం పైన వివరాలను చెబుతూ... కీలక సూచనలు చేసారు. కాగా, ఫైళ్ల క్లియరెన్స్ లో సీఎం చంద్రబాబు ఆరో స్థానంలో ఉన్నారు. మిగిలిన మంత్రుల ర్యాంకులను బయట పెట్టారు.తాజాగా జరిగిన మంత్రులు.. అన్ని శాఖల ముఖ్య కార్యదర్శుల సమావేశంలో ఫైళ్ల క్లియరెన్స్ లో మంత్రుల పని తీరు ను సీఎం వివరించారు. ఫైల్స్ క్లియరెన్స్ టైం రిపోర్ట్ను ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్?సదస్సులో ప్రదర్శించారు. కాగా, ఈ-ఆఫీస్ ఫైళ్ల పరిష్కారంలో సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి ముందు వరసలో ఉన్నారు. ఆయన లాగిన్‌కు ఫైల్ రాగానే సగటున రెండు రోజుల 41 నిమిషాల వ్యవధిలోనే పరిష్కరిస్తున్నారు.ఆ తర్వాతి స్థానంలో మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నారు. ఈ ఇద్దరూ ఒక్క ఫైలు కూడా పార్కింగ్(ఎటూ తేల్చకుండా పెండింగ్‌లో పెట్టడం) లో ఉంచలేదు. మూడో స్థానంలో న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఉన్నారు. ఫైళ్ల పరిష్కారం, లాగిన్‌కు వచ్చిన ఫైళ్లు చూసుకునే సమయం ఆధారంగా ఇచ్చిన డేటాలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరో స్థానంలో నిలిచారు.అయితే, మంత్రుల అందరికంటే సీఎంకు ఎక్కువ ఫైల్స్ వచ్చాయి. ఇప్పటి వరకు ఆయనకు 6,713 ఫైళ్లు రాగా 6,653 పరిష్కరించారు. అత్యధికంగా 401 ఫైళ్లను పార్కింగ్ లో ఉంచారు. ఆయన ఫైల్స్‌ను చూసేందుకు సగటున 3 రోజుల 8.18 గంటల సమయం తీసుకుంటున్నారు. ఐటీ, విద్యా శాఖల లోకేశ్‌ది 9వ వస్థానం. ఆయన లాగిన్‌కు మొత్తం 3,916 ఫైల్స్ రాగా, 3,669 పరిష్కరించారు. 266 పార్కింగ్‌లో ఉంచారు. ఒక ఫైల్‌ను చూసేందుకు సగటున 3 రోజుల 14:10 గంటలు తీసుకుంటున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కలా ణ్ 11వ స్థానంలో ఉన్నారు.

# డయల్ యువర్ కమిషనర్ కి ప్రజల నుండి అందే ఫిర్యాదులు




గుంటూరు నగరపాలక సంస్థ ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్ కి ప్రజల నుండి అందే ఫిర్యాదులు, అర్జీలను క్షేత్ర స్థాయిలో విభాగాదిపతులే పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 26 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా మేయర్ తో కలిసి ప్రజల నుండి అర్జీలు తీసుకొన్న కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. సోమవారం జరిగే కార్యక్రమానికి క్షేత్ర స్థాయి అధికారులు కూడా హాజరైతే సమస్యల పరిష్కారం తేలికవుతుందని పేర్కొన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు.పిజిఆర్ఎస్ ద్వారా 33 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 13, ఇంజినీరింగ్ విభాగం 9, రెవెన్యూ విభాగం 3, ప్రజారోగ్య విభాగం 7 ఉపా సెల్ విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు అందాయన్నారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ(ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, సిఎంఒహెచ్ డాక్టర్ శాంతికళ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు. .

క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్, MSME రాష్ట్ర డైరెక్టర్, ప్రస్తుత మండల పార్టీ అధ్యక్షులు మరియు పూర్వ మండల పార్టీ అధ్యక్షులతో కలిసి ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని కలిసిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ గారు. ,



# పరాజయం తర్వాత కూడా ప్రజల నాడి తెలుసుకోని జగన్..




ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పరిస్థితులు ఎంత వేగంగా మారుతున్నాయో గత కొన్ని సంవత్సరాల్లో స్పష్టంగా కనిపించింది. కానీ ఆ మార్పులను గమనించి ఆచరణలో పెట్టే విషయంలో వైఎస్సార్‌సీపీ మాత్రం ఇంకా అదే పాత విధానంలోనే నడుస్తోందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. గడిచిన ఎన్నికల్లో పార్టీ భారీ పరాజయం పాలై కేవలం 11 స్థానాలకే పరిమితమై, ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయిన తర్వాత నాయకత్వం పాఠాలు నేర్చుకుంటుందన్న ఆశ చాలామందికి ఉండేది. అయితే ఆ ఆశలు వమ్మవుతున్నట్లు తాజా పరిణామాలు చెబుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంక్షేమ పథకాలు లేదా అకౌంట్‌లోకి వచ్చే నిధుల ఆధారంగా మాత్రమే ఓటు వేయరని గత రెండు ఎన్నికల్లోనే స్పష్టమైంది. 2019లో అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడు మహిళల ఖాతాల్లో 'పసుపు – కుంకుమ' పేరిట లక్షల రూపాయలు జమ చేయించినా, ఆ ప్రయోజనం ఆయనకు ఎన్నికల్లో కనిపించలేదు. అలాగే 2019–2024 మధ్య కాలంలో లక్షల కోట్ల రూపాయలు నేరుగా పేదల ఖాతాల్లో జమ చేశానని చెప్పిన మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా అదే పరిస్థితిని ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఓటర్ల నిర్ణయాన్ని ప్రభావితం చేసేది కేవలం ప్రయోజనాలే కాదని, వారి మనసుకు కనెక్ట్ అయ్యే సెంటిమెంట్ కీలకమని మరోసారి రుజువైంది.

# నెహ్రూ యూత్ కార్ప్స్



కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి డా. మన్‌సుఖ్ మాండవియాను కలిసి నెహ్రూ యువ కేంద్రం సంఘటన్ కార్యకలాపాల విస్తరణకు లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల ఎంపీ శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారి వినతి. బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గంలో నెహ్రూ యువ కేంద్రం సంఘటన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నెహ్రూ యూత్ కార్ప్స్ (Nehru Youth Corps) పథకం కింద కార్యకలాపాలను మరింత బలోపేతం చేసి, విస్తరించాలని కోరుతూ లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారు ఈరోజు (డిసెంబర్ 9, 2025) ఢిల్లీలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డా. మన్‌సుఖ్ మాండవియాను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

1. బాపట్ల నెహ్రూ యువ కేంద్రానికి తగినంత మానవ వనరులు మరియు లాజిస్టికల్ మద్దతును అందించి, దాని కార్యకలాపాలను బలోపేతం చేయాలని కోరారు.

2. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంలో నెహ్రూ యూత్ కార్ప్స్ పథకం కింద యూత్ క్లబ్‌లు మరియు యువ వాలంటీర్ల సంఖ్యను పెంచాలని కోరారు.

3. NYKS ద్వారా జిల్లా స్థాయి మరియు మండల స్థాయిలో యువ నాయకత్వం మరియు వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు.

4. విద్య, ఫిట్‌నెస్, డ్రగ్స్ వ్యసన నిర్మూలన అవగాహన, డిజిటల్ అక్షరాస్యత మరియు కమ్యూనిటీ సేవపై దృష్టి సారించే ప్రత్యేక అవుట్‌రీచ్ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

తన అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలించి, ఈ కార్యక్రమాలను త్వరగా అమలు చేయడానికి అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని ఆయన కేంద్ర మంత్రి డా. మన్‌సుఖ్ మాండవియాను కోరారు.

# పీ–4తో పేదరిక నిర్మూలన – ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు పశ్చిమంలో 19 వేల బంగారు కుటుంబాలు గుర్తింపు – ఎమ్మెల్యే గళ్ళా మాధవి

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను రూపకల్పన చేస్తూ ముందుకు సాగుతున్నారని, అందులో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా పీ–ఫోర్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేదరిక రహిత రాష్ట్ర నిర్మాణమే లక్ష్యంగా బంగారు కుటుంబాలను ఎంపిక చేసి వారి అభివృద్ధికి మార్గదర్శులను గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పీ – 4 కార్యక్రమంలో ఇప్పటికే అనేక మంది మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని విద్య, వైద్యం, ఇతర సహాయ సహకారాలతో ఆదుకుంటున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో దాదాపు 19,000 బంగారు కుటుంబాలను గుర్తించగా, అందులో ఇప్పటికే 11,000 కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని వెల్లడించారు. ఈ క్రమంలో భాగంగానే ఈ నెల 11వ తేదీన 21వ డివిజన్ కృష్ణబాబు కాలనీలో వికాస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 700కు పైగా బంగారు కుటుంబాలకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. హెల్త్ పరంగా ఆ ప్రాంతాన్ని వికాస్ హాస్పిటల్స్ మార్గదర్శిగా దత్తత తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రతి బంగారు కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని, పీ–ఫోర్ వంటి అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గౌరవ చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు,

# మహిళల సమస్యలకు భరోసాగా “మహిళా గ్రీవెన్స్” – ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఎనిమిదో వారం మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ గ్రీవెన్స్ కు మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి తమ వ్యక్తిగత, కుటుంబ, సామాజిక సమస్యలతో నియోజకవర్గ కార్యాలయానికి వచ్చి  వినతులు ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారికి అందజేశారు. పెన్షన్ సమస్యలు, పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన ఇబ్బందులు, ఈవ్ టీజింగ్ సమస్యలు, ప్రాంతీయ అభివృద్ధి అవసరాలు, ఉద్యోగ కల్పన, మహిళా ఉద్యోగుల ట్రాన్స్ఫర్లు వంటి అనేక అంశాలు ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి. ప్రభుత్వ విధాన పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీ ఇచ్చారు. ఇతర సమస్యలను డీటైల్డ్‌గా ఆన్ లైన్ లో నమోదు చేసి, ఫాలోఅప్ చేస్తూ పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

ప్రతి మహిళకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను అండగా ఉంటానని, మహిళలకు తాను ఉన్నాననే భరోసా కల్పించడమే తన లక్ష్యమని గళ్ళా మాధవి స్పష్టం చేశారు. మహిళలు ఎలాంటి బాధలు, ఇబ్బందులు లేకుండా సంతోషంగా జీవించేందుకు మహిళా గ్రీవెన్స్ కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తూ, సమస్యలు పూర్తిగా పరిష్కరయ్యే వరకు తాను శ్రమిస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు.

# కూటమి పాలనకు కొత్త దిశ.. గ్రామాభివృద్ధిపై పవన్ కళ్యాణ్ స్పష్టమైన వ్యూహం..



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం పూర్తయ్యే లోపే అనేక మార్పులు చోటుచేసుకున్నాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. అధికారుల మధ్య, శాఖల మధ్య ఉన్న మంచి సమన్వయమే ఈ పురోగతికి కారణమని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరి లోని సికె కాన్వెన్షన్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులతో జరిగిన 'మాట మంతి' కార్యక్రమంలో పవన్ పాల్గొని పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రామాలు దేశానికి పునాది అన్న భావనతోనే పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు తీసుకున్నానని పవన్ తెలిపారు. తాగునీటి సమస్యల నుంచి సాగునీటి అవసరాలు, రహదారులు, పారిశుధ్యం, ఉపాధి హామీ, పాఠశాల విద్య, నిరుద్యోగం వరకు ప్రతి అంశంపై అధికారులంతా సమగ్రంగా ఆలోచించాలని సూచించారు. పల్లెల్లో సమస్యలు పరిష్కారమైతేనే రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# న్యాయమూర్తిపై అభిశంసన డిమాండ్.. ఇండియా బ్లాక్ తీరును ఆక్షేపించిన పవన్..

తమిళనాడులో కార్తిక దీపం వెలిగించే సంప్రదాయం చుట్టూ నెలకొన్న వివాదం ఇప్పుడు జాతీయ స్థాయిలో పెద్ద చర్చకు దారితీసింది. తీరుప్పరకుండ్రం కొండపై ఉన్న దీపస్తంభం వద్ద దీపాన్ని వెలిగించే హక్కు దర్గా కమిటీకి దా? లేక సుబ్రహ్మణ్య స్వామి దేవాలయ కమిటీదా? అనే ప్రశ్నపై అక్కడ రెండు వర్గాలు సంవత్సరాలుగా విభేదాలు కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్ ఇటీవల కీలక తీర్పు ఇచ్చి, పరిమిత సంఖ్యలో భక్తులు అక్కడికి వెళ్లి దీపం వెలిగించేందుకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు.అయితే, ఈ తీర్పు రాజకీయ రంగు పులుముకుంది. డీఎంకే ఆధ్వర్యంలోని ఇండియా



కూటమికి చెందిన ఎంపీలు హైకోర్టు న్యాయమూర్తిపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ను కలిసి లేఖ అందించడం చర్చనీయాంశమైంది. ఈ పరిణామాలపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ తనదైన శైలిలో స్పందించారు.

## చిత్రాలో సిత్రాలు

# ప్రేక్షకుల ముందుకు రానున్న "సఃకుటుంబానాం"




హెచ్ ఎన్ జి సినిమాస్ ఎల్ ఎల్ పి బ్యానర్ పై ఉదయ్ శర్మ రచన దర్శకత్వంలో మహదేవ్ గౌడ్, నాగరత్న నిర్మాతలుగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సఃకుటుంబానాం. రామ్ కిరణ్, మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో నటకిరీటి రాజేంద్రప్రసాద్, హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, శుభలేఖ సుధాకర్, సత్య, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్, తాగుబోతు రమేష్, భద్రం తదితరులు కీలకపాత్రలో పోషిస్తున్నారు. మణిశర్మ ఈ సినిమాకు సంగీతాన్ని అందించగా మధు దాసరి డిఓపిగా పనిచేశారు. ఎడిటర్ గా శశాంక్ మలి చేశారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర ట్రైలర్ కు సోషల్ మీడియా ద్వారా మంచి ప్రశంసలు వచ్చాయి.అయితే డిసెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం బోయపాటి శ్రీను దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ గారు నటించిన అఖండ తాండవం చిత్రం అదే రోజున ప్రేక్షకుల ముందుకు వస్తున్న కారణంగా బాలయ్య గారి పై ఉన్న గౌరవంతో అఖండ 2 సినిమాకు మా సినిమా వల్ల ఎటువంటి చిన్నపాటి అంతరాయం కలవకూడదనే ఉద్దేశంతో మా సఃకుటుంబానాం చిత్రాన్ని డిసెంబర్ 19వ తేదీన విడుదల చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా డిసెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న నందమూరి బాలకృష్ణ గారి అఖండ తాండవం చిత్రం ఒక విజయం సాధించాలని కోరుకుంటున్నాము.కొన్ని నిర్ణయాలు వ్యాపారం కోసం కాదు, ఎమోషన్స్ కోసం. అదేవిధంగా ఈ నిర్ణయం కూడా "జై బాలయ్య" అనే తెలుగువారి నినాదం కోసం. మరొకసారి సఃకుటుంబానాం చిత్రం డిసెంబర్ 19వ తేదీన థియేటర్లలో ప్రేక్షకులు ముందుకు రానుందని తెలియజేసుకుంటున్నాము.

# గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న "వానర"

అవినాష్ తిరువీధుల హీరోగా, దర్శకుడిగా పరిచయమవుతున్న సినిమా "వానర". ఈ చిత్రంలో సిమ్రాన్ చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. నందు ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. "వానర" చిత్రాన్ని శంతను పత్తి సమర్పణలో సిల్వర్ స్క్రీన్ సినిమాస్ బ్యానర్ పై అవినాష్ బుయానీ, ఆలపాటి రాజా, సి.అంకిత్ రెడ్డి నిర్మిస్తున్నారు. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్న వివేక్ సాగర్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ కాబోతోంది.ఈ రోజు "వానర" సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ నెల 26న ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే విడుదల చేసిన "వానర" సినిమా ఫస్ట్ లుక్, రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీదుగా రిలీజ్ చేసిన టీజర్ ను హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. మైథలాజికల్ రూరల్ డ్రామా కథతో తెరకెక్కిన "వానర" మూవీ ఇయర్ ఎండ్ హాలీడే సీజన్ లో ఒక డిఫరెంట్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇచ్చేందుకు థియేటర్స్ లోకి రాబోతోంది.






# ఆరోగ్యం

# చీకటిలో మొబైల్ చూస్తే ఎంత డేంజరో తెలుసా?

ఉదయం నుంచి సాయంత్రం వరకు ఫోన్ లేకుండా ఉండడం చాలా కష్టతరంగా మారింది. ప్రతి సమస్య పరిష్కారానికి.. ప్రతి సమాచారం తెలుసుకోవడానికి.. ప్రతి రూపాయి పంపడానికి ఫోన్ తప్పనిసరిగా మారింది. అయితే ఈ ఫోన్ మితిమీరడంతో చాలామంది అనేక రకాల సమస్యలతో బాధపడుతున్నారు. మొబైల్ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నప్పటికీ.. దీనిని సరైన విధంగా ఉపయోగించుకోలేక అనేక అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా అవసరం ఉంటే తప్ప అనవసరపు విషయాలకు మొబైల్ వాడొద్దని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. కానీ చాలామంది రాత్రి సమయంలో.. అదికూడా చీకటి గదిలో మొబైల్ చూస్తూ ఉంటున్నారు. ఇలా చీకటి గదిలో మొబైల్ చూడడం వల్ల ఎలాంటి దుష్పరిణామాలు ఏర్పడతాయో తెలుసా?సాధారణంగానే మొబైల్ ఎక్కువగా చూడటం వల్ల మానసిక సమస్యలు ఉంటాయి. అందులోనూ చీకటి గదిలో మొబైల్ చూసే ప్రయత్నం చేస్తే కళ్ళపై తీవ్ర ప్రభావం పడుతుంది. చీకటిలో స్క్రీన్ ప్రకాశవంతంగా ఉంటుంది. దీంతో కళ్ళలో ఒత్తిడి పెరుగుతుంది. ఆ తర్వాత కళ్ళు బరువుగా అనిపించడం.. కంటి నొప్పి రావడం.. కళ్ళు ఎర్రబడడం వంటివి అవుతాయి. అలాగే చీకటి గదిలో మొబైల్ చూడడం వల్ల కంటికి తాత్కాలిక దృష్టి బ్లర్ ఏర్పడుతుంది. అంటే ఒక్కోసారి దృష్టి మసక పారిపోయినట్లు అవుతుంది. దూరపు వస్తువులు చూడడానికి ఇబ్బందిగా మారుతుంది. ఎక్కువగా చీకటి గదిలో మొబైల్ చూడడం వల్ల కంటిపై పడే ఐ బ్లూ లైట్ కంటికి తీవ్ర ఒత్తిడిని తీసుకొస్తుంది. ఆ తర్వాత తలనొప్పి, మైగ్రేన్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.



ఇక నిద్రలేమి, నిద్ర నాణ్యత చెడిపోవడానికి కూడా ఈ అలవాటే కారణం అని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.అందువల్ల సాధ్యమైనంత వరకు చీకటి గదిలో మొబైల్ చూసే ప్రయత్నం చేయవద్దు. ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో అంటే మొబైల్ చూడాల్సివస్తే గదిలో చిన్న లైటు వేసుకోవాలి. అలాగే మొబైల్ చూస్తున్నప్పుడు స్క్రీన్ శాతాన్ని తగ్గిస్తూ.. అవసరం అనుకుంటే పెంచుతూ ఉండాలి. ప్రతి 20 నిమిషాలకు 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువులను 20 సెకండ్ల పాటు చూస్తూ ఉండాలి. అలాగే నిద్ర పోయేముందు గంట ముందు ఫోన్ ఉపయోగించడం తగ్గించాలి. మొబైల్ లో ఉండే నైట్ మోడ్.. బ్లూ లైట్ ఫిల్టర్ ఉపయోగించి ఫోను వాడుకోవచ్చు.అయితే ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా అది తాత్కాలికమే అని అంటున్నారు. సాధ్యమైనంతవరకు ముఖ్యమైన పనులు ఉదయమే చేసుకోవాలని.. రాత్రి సమయంలో ఫోన్ కు దూరంగా ఉండటమే మంచిదని అంటున్నారు. అదే పనిగా చీకటి లో మొబైల్ చూడడం వల్ల కంట్లో తీవ్రమైన సమస్యలు వచ్చి చూపుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా చిన్నపిల్లలు రాత్రి సమయంలో మొబైల్ ఎక్కువగా చూడడం వల్ల వారి చదువుకు అనేక ఆటంకాలు ఉంటాయి.

## జీవితం బోర్ కొడుతుందా? ఈ ఐదు పాటిస్తే మీ అంతటి మించినోళ్లు ఎవరూ ఉండరు..

డబ్బు ఎంత ఉన్నా.. ఆరోగ్యం మాత్రం బాగుండాలి. ఒక వ్యక్తి ఆరోగ్యంగా లేకపోతే అతడు డబ్బు సంపాదించలేడు.. సరైన జీవితాన్ని కొనసాగించలేడు. అందువల్ల ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజు వ్యాయామం చేయాలి. అయితే బిజీ వాతావరణం లో పడి చాలామంది వ్యాయామమును పట్టించుకోరు. అంతేకాకుండా వ్యాయామం చేయడం వల్ల సమయం వృథా అని అనుకుంటారు. కానీ ప్రతిరోజు ఒక గంట సేపు చేసే వ్యాయామం భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉండడానికి ఉపకరిస్తుంది. అంతేకాకుండా నిత్యం ఆరోగ్యంగా ఉండడంతో మంచి ఆలోచనలు వచ్చి మంచి పనులు చేయగలుగుతారు.

ప్రతి ఒక్కరిలో సృజనాత్మకత తప్పనిసరిగా అవసరం ఉంటుంది. ఎందుకంటే ఉద్యోగం అయినా వ్యాపారం అయినా ఒక వ్యక్తిలో ఎంతో కొంత తెలివి లేకపోతే ఆ రంగంలో ఉండలేక పోతారు. అయితే ఇది సాధారణ వ్యక్తులు చేసే పని. మిగతా వారి కంటే భిన్నంగా ఆలోచించి.. భిన్నమైన సృజనాత్మకతను పెంచుకోవడం వల్ల పదిమందిలో ఒకరిలా కాకుండా పదిమందికి ఒకరిలా మారిపోతారు. ఇలా మారిపోవడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఆ తర్వాత మరింత ఉత్సాహంగా ముందుకు వెళ్తారు.తెలిసింది గోరంత.. తెలియంది కొండంత.. అని సినిమాల్లో చెప్పినా.. ఇది అక్షరాల నిజం. మనకు ఎప్పటికీ సరిపోయేంత జ్ఞానం ఉండదు. నిత్యం జ్ఞానం కోసం పుస్తకాలు చదువుతూనే ఉండాలి.. కొత్త విషయాలు తెలుసుకుంటూనే ఉండాలి. ఎంత జ్ఞానాన్ని ఎక్కువగా సంపాదించుకుంటే అంత ప్రశాంతమైన జీవితం ఉంటుంది. కొందరిని చూస్తే నిరాశ అనిపిస్తుంది.. మరికొందరిని చూస్తే ఉత్సాహం అనిపిస్తుంది. కానీ ఉత్సాహంగా ఉండే వ్యక్తుల వెంట చాలామంది ఉంటారు. నిత్యం ఉత్సాహంగా ఉండడానికి మెదడుకు పదులు పెట్టాలి.

# కోచ్ లేకుంటేనే టీమిండియా రాణిస్తుందా?



టీమిండియా కు ఏ ముహూర్తంలో గౌతమ్ గంభీర్ కోచ్ గా వచ్చాడో తెలియదు గాని సోషల్ మీడియా మొత్తం అతడి చుట్టూ తిరుగుతోంది. అతడు మాట్లాడే మాట, వేసే అడుగు, తీసుకునే నిర్ణయం ఇలా ప్రతిదీ చర్చకు దారి తీస్తోంది. తాజాగా టీమిండియా దక్షిణాఫ్రికా జట్టు చేతిలో టెస్టు సిరీస్ కోల్పోయింది.. ఈ నేపథ్యంలో గౌతమ్ గంభీర్ మీద తీవ్రస్థాయిలో విమర్శలు మొదలయ్యాయి.

గౌతమ్ గంభీర్ శిక్షణలో టీమిండియా టెస్ట్ ఫార్మాట్లో దారుణమైన ఓటములను సొంతం చేసుకుంది. స్వదేశంలో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా చేతిలో వైట్ వాష్ కు గురైంది. ఇంతటి దారుణమైన పరాభవాల నేపథ్యంలో గౌతమ్ గంభీర్ మీద మాజీ ప్లేయర్లు, అభిమానులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. అతడిని శిక్షకుడి స్థానం నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. గౌతమ్ గంభీర్ ఇటీవల దక్షిణాఫ్రికా పై విరాట్ కోహ్లీ సెంచరీ చేసిన తర్వాత మనస్ఫూర్తిగా కరచాలనం చేయలేదు. పైగా విరాట్ కోహ్లీ మీద కోపంగా చూశాడు.. రోహిత్ శర్మతో కూడా టచ్ మీ నాట్ అన్నట్టుగా వ్యవహరించాడు. ఇవన్నీ కూడా అభిమానులకు విపరీతమైన కోపాన్ని తెప్పించాయి. అందువల్లే గౌతమ్ గంభీర్ ను అభిమానులు సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. తాజాగా గౌతమ్ గంభీర్ ను ఉద్దేశించి నెటిజన్లు ఓ వీడియోను రూపొందించారు.. ఆ వీడియో చూసేందుకు అత్యంత ఆసక్తికరంగా ఉందిఓ ప్రాంతంలో గుర్రపు పందాలు సాగుతున్నాయి. అందులో గుర్రాన్ని ఎక్కిన వ్యక్తి కొంత దూరం వెళ్ళగానే కిందపడిపోతాడు. అయినప్పటికీ ఆ గుర్రం పరుగును ఆపదు. మిగతా గుర్రాలను రౌతు లు నడిపిస్తున్నప్పటికీ.. ఆ గుర్రం మాత్రం మిగతా వాటికంటే వేగంగా పరుగులు పెడుతుంది. ఈ వీడియోను చూసిన వారంతా టీమిండియా పరిస్థితి కూడా ఇప్పుడు ఇలానే ఉందని వ్యాఖ్యానిస్తున్నారు. కోచ్ లేకుంటేనే టీమిండియా అద్భుతమైన విజయాలు సాధిస్తుందని చెబుతున్నారు. జట్టు కోచ్ బాధ్యతల నుంచి గౌతమ్ గంభీర్ ను తొలగించాలని పరోక్షంగా చెబుతున్నారు.

# సలాం బాయాష్ శిక్షణలో రాటు తేలిన ఆణిముత్యాలు

టీమిండియాలో తిలక్ వర్మ సృష్టిస్తున్న సంచలనాలు అన్ని ఇన్ని కావు. ఇటీవల ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్లో పాకిస్తాన్ జట్టుమీద తిలక్ వర్మ ఏ స్థాయిలో విధ్వంసం సృష్టించాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తిలక్ వర్మ ఈ స్థాయిలో ఎదగడానికి ప్రధాన కారణం సలాం బాయాష్. అతడు శిక్షణలో తిలక్ వర్మ అద్భుతమైన ఆటగాడిగా రూపాంతరం చెందాడు. ప్రస్తుతం టీమిండియాలో అత్యంత సమర్థవంతమైన ఆటగాడిగా పేరు తెచ్చుకున్నాడు. తిలక్ వర్మను ఈ స్థాయి దాకా తీసుకువచ్చిన సలాం.. మరికొంతమంది టీమిండియాకు అందించాలని ముందుకెళుతున్నాడు. తాజాగా అతని శిక్షణలో మరో ఇద్దరు అమ్మాయిలు రాటు తేలారు. సలాం శిక్షణలో అద్భుతమైన ప్లేయర్లుగా పేరు తెచ్చుకున్న చార్వీ లక్ష్మీ శ్రీ, నాగ సాయి అక్షిత త్వరలో నిర్వహించే బీసీసీఐ ఉమెన్స్ అండర్




19 వన్డే ట్రోఫీకి ఎంపికయ్యారు. లక్నో వేదికగా డిసెంబర్ 13 నుంచి ఈ టోర్నీ మొదలవుతుంది. ఈ నేపథ్యంలో అండర్ 19 వన్డే ట్రోఫీకి ఎంపికైన లక్ష్మి శ్రీ, నాగ సాయి అక్షితను సలాం అభినందించారు. కోచ్ సలాం శిక్షణలో లక్ష్మీ శ్రీ, నాగ సాయి అక్షిత కూడా ఆల్ రౌండర్లుగా పేరు తెచ్చుకున్నారు.